సంపుటి : 18
సంచిక : 103
Vol : 18
Issue : 103

RNI NO: TEL/TEL/2009/28544



# పీపుల్స్ డైరీ

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
సమగ్ర వార్తా దినపత్రిక
విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

కరీంనగర్, మంగళవారం 16 జూన్ 2026
Karimnagar, Tuesday 16 June 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859



అడ్డొచ్చిన

# సెంటిమెంట్..

### స్కూళ్ల రీ ఓపెన్‌పై అమావాస్య ఎఫెక్ట్

### తొలిరోజు భారీగా తగ్గిన హాజరు శాతం

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** వేసవి సెలవులు ముగిసాయి. పాఠశాలలు తిరిగి ప్రారంభం అయ్యాయి. ఈ నెల 12న ప్రారంభం కావాల్సిన బదులు ఈ నెల 15 నుంచి ప్రారంభించేలా ప్రభుత్వం మార్పులు చేసింది. ఈ రోజు ప్రారంభం పైనా భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. పాఠశాలలు మొదలైనా... విద్యార్థుల హాజరు పై మాత్రం అమావాస్య ప్రభావం కనిపించింది. దీంతో.. పలు ప్రయివేటు పాఠశాలలు 17వ తేదీ నుంచి ప్రారంభించాలని నిర్ణయించాయి. విద్యార్థుల పేరెంట్స్ సైతం మంచి రోజు నుంచి తమ పిల్లలను బడులకు పంపించేందుకు నిర్ణయాలు తీసుకుంటున్నారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేసవి సెలవులుగా ముగియటంతో స్కూళ్లు పునఃప్రారంభం అయ్యాయి. కాగా, అమావాస్య రోజు పాఠశాలలు రీఓపెన్ కావడంతో మొదటి రోజు హాజరు శాతం భారీగా తగ్గింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్కూళ్లలో చాలా తక్కువ మంది విద్యార్థులపై హాజర య్యారు. కొన్ని చోట్ల పదుల సంఖ్యలోనే విద్యార్థులు హాజరవ్వగా..పలు పాఠశాలలకు విద్యార్థుల హాజరు నామ మాత్రంగా ఉంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం గీతానగర్‌లోని బాలికల పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ఒక్కతే పాఠశాలకు హజరు కావటం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అదే విధంగా పలు పాఠశాలల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. తరగతి గదుల్లో ఒకరిద్దరు (మిగతా 2లో...)

# తెలంగాణపై ఎందుకింత వివక్ష?



- అహ్మదాబాద్, విశాఖకు మెట్రో ఇచ్చి హైదరాబాద్‌కు మాత్రం మొండిచేయి
- సమస్యలన్నింటికీ కిషన్‌రెడ్డే కారణం
- మెట్రో విస్తరణను అడ్డుకుంటున్నారు...
- కేటీఆర్ చెప్పినట్టు కిషన్‌రెడ్డి చేస్తున్నారు...
- సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో ఫేజ్–2 ప్రాజెక్టు ఆలస్యంపై.. కేంద్ర ప్రభుత్వంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ కోసం ఎల్ అండ్ టీ నుంచి ఫస్ట్ ఫేజ్ మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. దానికోసం ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ)ను లోన్ ఇవ్వాలని కోరామని.. తీరా అది మంజూరు అయ్యేసరికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డు పడ్డారని ఆరోపించారు. సచివాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. కిషన్ రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. మెట్రో విస్తరణకు ఎల్‌అండ్‌టీ ఒప్పుకోవడం లేదని.. తొలి దశ మెట్రోతోనే ప్రతీ సంవత్సరం రూ. 400 కోట్ల నష్టాలు వస్తున్నట్లు ఆ సంస్థ చెప్పిందని పేర్కొన్నారు.

మెట్రో కూడా రైల్వే కిందికి వస్తుందని అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని అప్పు అడిగినట్లు చెప్పిన రేవంత్ రెడ్డి.. ఐఆర్ఎఫ్‌సీ రుణం కోసం అంతా సిద్ధం చేసినట్లు చెప్పారు. ఆ లోన్ వచ్చే సమయానికి సరిగ్గా కిషన్ రెడ్డి అడ్డు తగిలారని ఆరోపించారు. మే 30వ తేదీనే కేంద్రం నుంచి రూ. 13,600 కోట్ల రుణం రావాల్సి ఉన్నా.. కిషన్ రెడ్డి రానీయకుండా చేశారని దుయ్యబట్టారు. కేవలం 4 శాతం వడ్డీతో రుణం అప్రూవ్ చేసుకుంటే.. (మిగతా 2లో...)



# సంక్షోభాన్ని ఎదుర్కొనేలా..

- కరువు కాటేయకుండా ముందస్తు అలర్ట్
- ప్రకృతి పరీక్షలు తట్టుకునేలా వ్యూహాలు
- ఎల్‌నినో ముప్పుపై సర్కార్ సరికొత్త కార్యాచరణ
- గ్రామ స్థాయి నుంచే రక్షణ కవచం
- ప్రత్యామ్నాయ పంటలు.. ఆధునిక పద్ధతులు



**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ మార్పులు, ముఖ్యంగా 'ఎల్‌నినో' ప్రభావం వ్యవసాయ రంగాన్ని కుదిపేస్తోంది. వర్షాభావ పరిస్థితులు తలెత్తితే రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో, భారత వాతావరణ శాఖ హెచ్చరికలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణించింది. సంక్షోభం రాకముందే మేల్కొని, రైతులను ఆదుకునేందుకు సరికొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా పక్క రాష్ట్రమైన మహారాష్ట్ర అమలు చేస్తున్న విజయవంతమైన ముందస్తు సంక్షోభ నివారణ ప్రణాళికను అధ్యయనం చేయాలని తెలంగాణ వ్యవసాయ శాఖను ప్రభుత్వం ఆదేశించింది.

**కేంద్రం హెచ్చరికలు - తెలంగాణ అడుగులు**

పంట నష్టాలను తగ్గించేందుకు జిల్లా స్థాయిలో అత్యవసర ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులపై మహారాష్ట్ర ప్రభుత్వం అత్యంత వేగంగా స్పందించింది. జాతీయ వ్యవసాయ, పశువుల, వాతావరణ పరిశోధన (మిగతా 2లో...)

# సెక్రటేరియట్ వద్ద పోస్టర్ల కలకలం

### రేవంత్ పాలనను ప్రశ్నిస్తూ పోస్టర్లు ■ పోలీసుల అదుపులో మహిళ?



**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే సెక్రటేరియట్ మీడియా సెంటర్ వద్ద ఒక్కసారిగా పోస్టర్లు ప్రత్యక్షం కావడం తీవ్ర కలకలం రేపింది. ప్రభుత్వ ఉచిత పథకాలకు వ్యతిరేకంగా, నిరుద్యోగం, నిరుపేదలకు ఇండ్లు ఇవ్వకపోవటంపై నిరసన వ్యక్తం చేస్తూ ఈ పోస్టర్లను గోడలకు అంటించారు. తెలంగాణ రమ్య అనే పేరుతో పూర్తిగా చేతిరాతతో రాసి ఉన్న ఈ పోస్టర్లలోని అంశాలు ఇప్పుడు రాజకీయ, సామాజిక వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారాయి. గెలిచేవరకు ఒక మాట.. గెలిచిన తర్వాత మరో మాట మాట్లాడుతున్నారంటూ ప్రభుత్వ తీరును సదరు మహిళ ఆ పోస్టర్ల ద్వారా తీవ్రంగా ఎండగట్టారు.

'తెలంగాణలో మద్యం తాగే సామాన్యులను కాదు, ఆ మద్యాన్ని తయారు చేసే పెద్ద పెద్ద కంపెనీల యజమానులను పట్టుకోవాలి. ఎక్కడో పల్లెటూళ్లలో ఇండ్లు ఇచ్చి, ఇచ్చామని పదే పదే ప్రచారం చేసుకోవడం కాదు.. ప్రతి పేదవాడికి ఇల్లు అందిందో లేదో చూసుకోవాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పడం కాదు.. (మిగతా 2లో...)

## భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ప్రతిష్టంభన

- బోర్డర్‌లో 9 మంది బంగ్లాదేశీయుల నిలిపివేత
- తమ పౌరులను వెనక్కి తీసుకోమంటున్న బంగ్లాదేశ్
- రోధిస్తున్న ఆ దేశ పౌరులు
- వారం రోజుల్లో 21 మంది చొరబాటుదారులను అడ్డగింత

**పీపుల్స్‌డైరీ–వెబ్‌డెస్క్ :** అస్సాంలోని భారత్–బంగ్లాదేశ్ అంతర్జాతీయ సరిహద్దు వెంబడి మన్‌కాచార్ సెక్టార్‌లో తీవ్ర దౌత్యపరమైన ప్రతిష్టంభన ఏర్పడింది. ఇరు దేశాల సరిహద్దుల మధ్య ఉండే రక్షిత ప్రాంతం 'నో మ్యాన్స్ ల్యాండ్'లో గత ఆదివారం నుంచి తొమ్మిది మంది బంగ్లాదేశ్ పౌరులు చిక్కుకుపోయారు. తమ దేశానికి చెందిన ఈ పౌరులను తిరిగి వెనక్కి తీసుకోవడానికి బంగ్లాదేశ్ సరిహద్దు రక్షణ దళం (బీజీబీ) సరుడుగా నిరాకరిస్తుండటంతో ఈ ఉద్రిక్తత మరింత రాజుకుంది. రెండు దేశాల మధ్య నలిగిపోతున్న ఈ బాధితుల భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

**ప్రతిష్టంభనగా మారిన ఫ్లాగ్ మీటింగ్..!**

సరిహద్దుల్లో తలెత్తిన ఈ తీవ్ర సమస్యను పరిష్కరించేందుకు భారత సరిహద్దు రక్షణ దళం (బీఎస్ఎఫ్), బంగ్లాదేశ్ దళాలు (బీజీబీ) అత్యవసరంగా ఫ్లాగ్ మీటింగ్ నిర్వహించాయి. అయితే ఈ సమావేశంలో బంగ్లాదేశ్ (మిగతా 2లో...)

# విభజన సరైన పద్ధతిలో జరగలేదు

- ఇంకా రెండు రాష్ట్రాల మధ్య ఆస్తుల పంపకాల సమస్యలు
- తెలంగాణ ఏర్పాటుకు నేను వ్యతిరేకం కాదు
- విభజించిన తీరుపైనే నా అసంతృప్తి
- పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు



**పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ :** ఢిల్లీలో జన సేన పార్టీ నిర్వహించిన 'సేన ప్రస్థానం' సమావేశంలో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ విభజన విషయంలో మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. 2014లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విభజన ప్రక్రియ సరైన పద్ధతిలో జరగలేదని, దీని వల్ల రెండు రాష్ట్రాల మధ్య ఇప్పటికీ ఆస్తుల పంపకాల సమస్యలు, వారసత్వ సమస్యలు కొనసాగుతున్నాయని తీవ్రంగా విమర్శించారు.

పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జనసేన ఎప్పుడూ వ్యతిరేకం అని చెప్పలేదని స్పష్టం చేశారు. అయితే ఉమ్మడి రాష్ట్రాన్ని విభజించిన తీరు అసంతృప్తి, అశాంతిని సృష్టించిందని ఆవేదన వ్యక్తం చేశారు. (మిగతా 2లో...)



# కిడ్నీ మరణాలు తెలంగాణలోనే అధికం

- జాతీయ సగటును మించిన మరణాల రేటు
- ఐసీఎమ్మార్ నివేదికలో కీలక విషయాలు

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** తెలంగాణలో కిడ్నీల వైఫల్యం కారణంగా సంభవిస్తున్న మరణాల సంఖ్య ప్రమాదకర స్థాయికి చేరుకుంది. ప్రతి లక్ష మంది జనాభాను పరిగణనలోకి తీసుకుంటే.. అందులో 10,601 మంది దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి బారిన పడుతున్నారు. వీరిలో సగటున 19 మంది మృత్యువాత పడుతున్నట్లు తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఈ ఆందోళనకర పరిస్థితులపై భారత వైద్య పరిశోధన మండలి ప్రచురించే ప్రతిష్టాత్మక ఇండియన్ జర్నల్ ఆఫ్ డికల్ రీసెర్చ్‌లో ఒక సమగ్ర పరిశోధనాత్మక వ్యాసం ప్రచురితమైంది. ఢిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బిలియరీ సైన్సెస్ వైద్య నిపుణులు గ్లోబల్ బర్డెన్ (మిగతా 2లో...)



# సంక్షోభాన్ని ఎదుర్కొనేలా...

(మొదటి పేజీ తరువాయి)

సంస్థలతో పాటు, అంతర్జాతీయ సంస్థ అయిన 'ఇక్రిశాట్' స్థానిక వ్యవసాయ విశ్వవిద్యాలయాల సహకారంతో ఒక పటిష్టమైన ముందస్తు కార్యాచరణను సిద్ధం చేసింది.

గతంలో ఎల్‌నినో వల్ల కరవు బారిన పడిన సంవత్సరాల డేటాను విశ్లేషించి, మహారాష్ట్రలో అత్యంత ప్రమాదంలో ఉన్న 181 బ్లాకులను (మండలాలను) గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో నష్టాలను ముందే అంచనా వేస్తూ, వాతావరణాన్ని తట్టుకునే వ్యూహాలను అమలు చేస్తున్నారు. ఇప్పుడు ఇదే నమూనాను తెలంగాణలోనూ మన వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అమలు చేసేందుకు ప్రభుత్వం నివేదికను కోరింది.

మహారాష్ట్ర ప్రణాళిక ప్రకారం.. కేవలం కాగితాలకే పరిమితం కాకుండా గ్రామ స్థాయిలోనే రైతులకు రక్షణ కల్పించేలా వ్యవస్థను సిద్ధం చేశారు. తెలంగాణలోనూ ఇలాంటి వ్యూహాన్నే పరిశీలిస్తున్నారు: సలహా కేంద్రాలు: అగ్రోమెట్ ఫీల్డ్ యూనిట్లు, కృషి విజ్ఞాన కేంద్రాలు (ఖఎఖం), రైతు ఉత్పత్తిదారుల సంఘాలు స్థానిక సంస్థలను సమన్వయం చేయడం. డిజిటల్ టెక్నాలజీ: ఇంటెలిజెంట్ సిస్టమ్స్ అడ్వైజరీ టూల్స్ సాయంతో రుతుపవనాల గమనాన్ని, వాతావరణ మార్పులను ఎప్పటికప్పుడు విశ్లేషించి మొబైల్స్ ద్వారా రైతులకు నేరుగా సలహాలు అందించడం.

**ప్రత్యామ్నాయ పంటలు.. ఆధునిక పద్ధతులు**

సాధారణం కంటే వర్షపాతం తక్కువగా నమోదైతే, సంప్రదాయ పంటల జోలికి వెళ్లి పెట్టుబడి నష్టపోకుండా ఉండేందుకు రైతులకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపేలా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. తక్కువ నీటితో పండే పంటలు: జొన్నలు, సజ్జలు వంటి చిరుధాన్యాలు (మిల్లెట్స్), అలాగే కందులు, శనగలు, పెసలు వంటి పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించడం. ఇవి తక్కువ వర్షపాతంలోనూ స్థిరమైన దిగుబడిని ఇస్తాయి. నీటి పొదుపు – రక్షణ: విత్తనశుద్ధి చేయడం, డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ నీటిపారుదల పద్ధతులు, అత్యవసర సమయాల్లో పంటను కాపాడేందుకు 'రెయిన్ గన్స్' వినియోగించడం. పశుగ్రాస బ్యాంకులు: కరవు పరిస్థితుల్లో మూగజీవాలకు మేత కొరత రాకుండా ఉండేందుకు ప్రత్యేకంగా పశుగ్రాస పంటల సాగు, పశు గ్రాస బ్యాంకులను ఏర్పాటు చేయడం.

**తెలంగాణ రైతాంగానికి పూర్తి భరోసా**

కేంద్ర ప్రభుత్వం పంపిన మహారాష్ట్ర ప్రణాళికా వివరాలను తెలంగాణ వ్యవసాయ శాఖ నిశితంగా పరిశీలిస్తోంది. తెలంగాణలోని భౌగోళిక, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేస్తూ, క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పూర్తి స్థాయి నివేదికను సిద్ధం చేయనుంది. ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనా అన్నదాతకు ఆర్థిక నష్టం కలగకుండా, వారిని అన్ని విధాలా ఆదుకోవడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఈ ముందస్తు అడుగులు వేస్తోంది.

# తెలంగాణపై ఎందుకింత వివక్ష..

(మొదటి పేజీ తరువాయి)

దాన్ని రాకుండా చేశారని మండిపడ్డారు. దానికి పేపర్ ఫీజు కింద రూ. 84 కోట్లు.. ఈక్విటీ రూ. 1400 కోట్లు కూడా చెల్లించినట్లు సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

గత నెల 21వ తేదీన కిషన్ రెడ్డి.. మరో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి తెలంగాణలో బీజేపీ ఉండాలా వద్దా అని నిలదీసి.. ఆ రుణం రాకుండా ఆపేశారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. సమస్యలపై మాట్లాడుదాం అంటే కిషన్ రెడ్డి సమయం ఇవ్వరని పేర్కొన్నారు. కిషన్ రెడ్డి వెనుక కేటీఆర్ ఉన్నారని.. కేటీఆర్ చెప్పిందే కిషన్ రెడ్డి చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. జపాన్ నుంచి నిధులు వచ్చినా కేంద్రం తెలంగాణకు ఇవ్వడం లేదని తెలిపారు. ఇది చూస్తూనే తెలంగాణపై కేంద్రానికి ఎంత వివక్ష ఉందో అర్థం అవుతోందని అన్నారు.

**అహ్మదాబాద్, విశాఖకు ఇచ్చి హైదరాబాద్‌కు మాత్రం మొండిచేయి**

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖపట్నం గురించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ మెట్రో విస్తరణకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందించడం లేదని ఆరోపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. ఈ క్రమంలోనే విశాఖపట్నం మెట్రో ప్రస్తావన తీసుకువచ్చారు. అహ్మదాబాద్, విశాఖపట్నం మెట్రోలకు అనుమతి ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం.. హైదరాబాద్ మెట్రో విస్తరణకు మాత్రం ఆమోదం తెలపడం లేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఈ క్రమంలోనే జూబ్లిహిల్స్, మాదాపూర్ కలిపితే ఎంత ఉంటుందో.. అంత ఉండే విశాఖకు కూడా మెట్రో ఇచ్చారు.. మనకు ఇవ్వలేదంటూ విలేకర్ల సమావేశంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని రేవంత్ రెడ్డి ఎండగట్టారు.

# కిడ్నీ మరణాలు తెలంగాణలోనే అధికం

(మొదటి పేజీ తరువాయి)

ఆఫ్ డిసీజ్ గణాంకాల ఆధారంగా.. 1990 నుంచి 2023 వరకు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న కిడ్నీ వ్యాధుల సరళిని లోతుగా విశ్లేషించారు. ఈ అధ్యయనంలో దేశంలోని మిగిలిన అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణలోనే కిడ్నీ వ్యాధుల మరణాల రేటు, వ్యాధి కారణంగా కోల్పోతున్న ఆరోగ్యకరమైన జీవితకాలం అత్యధికంగా ఉన్నట్లు తేలింది.

రాష్ట్రంలో కిడ్నీ వ్యాధులు ఇంతగా ముదరడానికి ప్రధాన కారణాల్లో మధుమేహం కీలకమైనదిగా పరిశోధకులు గుర్తించారు. సాధారణంగా దేశవ్యాప్తంగా నమోదయ్యే కిడ్నీ కేసుల్లో షుగర్ వ్యాధి పాత్ర 18 నుంచి 24 శాతం వరకు ఉంటే.. తెలంగాణలో మాత్రం ఇది అత్యధిక శాతంగా నమోదైంది. ఇక్కడి ప్రజల్లో మధుమేహ వ్యాధిని సకాలంలో గుర్తించకపోవడం, గుర్తించినా రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోకపోవటం వల్లే రోగుల కిడ్నీలు చాలా వేగంగా పాడవుతున్నాయని ఈ అధ్యయనం స్పష్టం చేసింది. దేశంలోనే అతి తక్కువగా రాజస్థాన్‌లో ప్రతి లక్ష మంది జనాభాకు కిడ్నీ వ్యాధుల వల్ల 6.71 మరణాలు సంభవిస్తుంటే.. తెలంగాణలో అది గరిష్ఠంగా 19.84గా ఉంది. ఇది జాతీయ సగటు కంటే చాలా రెట్లు ఎక్కువ కావడం గమనార్హం.

ఈ అధ్యయనం ప్రకారం.. తెలంగాణలో కిడ్నీ వ్యాధుల మరణాలు ఎక్కువగా పేద, దిగువ మధ్యతరగతి వర్గాల్లోనే సంభవిస్తున్నాయి. వ్యాధి ప్రాథమిక దశలో ఉన్నప్పుడు ఎలాంటి లక్షణాలు లేకపోవడం, సరైన అవగాహన లోపించడం వల్ల రోగులు చివరి దశలో ఆసుపత్రులకు వస్తున్నారు. ఈ భయంకరమైన పరిస్థితుల నుంచి ప్రజలను గట్టెక్కించడానికి పరిశోధకులు ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కిడ్నీ వ్యాధుల నివారణను ఒక ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన అంశంగా గుర్తించి బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. మధుమేహం, రక్తపోటు ఉన్న రోగులందరికీ గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా క్రియాటినిన్, మూత్ర పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. అలాగే, పేద రోగులకు ఉచితంగా డయాలసిస్, కిడ్నీ మార్పిడి సేవలు మరింత సులభంగా అందేలా వైద్య మౌలిక వసతులను వేగంగా మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# సెక్రటేరియట్ వద్ద పోస్టర్ల కలకలం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో అసలు ఇల్లు లేని వారంటూ ఎవరూ ఉండకుండా చూడాలి. చదువుకున్న నిరుద్యోగ యువతకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలి. నాలుగు కార్లు వేసుకుని తిరగడం కాదు.. మీ కాళ్లతో స్వయంగా పాదయాత్ర చేస్తేనే ప్రజల అసలు తిప్పలు ఏమిటో మీకు అర్థమవుతాయి' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్ నగరంలోని మధ్యతరగతి, పేద ప్రజల కష్టాలను ప్రస్తావిస్తూ.. పల్లెటూర్లలో పాదయాత్ర చేసినట్టు కాకుండా నగరంలో పాదయాత్ర చేయాలని ఆ పోస్టర్లలో డిమాండ్ చేశారు. అప్పుడే హైదరాబాద్‌లో ఎంత మంది అద్దె ఇళ్లల్లో ఉంటూ నరకం చూస్తున్నారో పాలకులకు అర్థమవుతుందని పేర్కొన్నారు. తాము పడుతున్న కష్టమంతా ఇండ్ల కిరాయిలకే సరిపోతుంటే, ఇక పిల్లలను ఎలా చదివించుకోవాలని, ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో బాధలు పడి రాత్రింబవళ్లు చదివిన విద్యార్థులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని మండిపడ్డారు. 'ఇవి పిచ్చి గీతలు అనుకోకండి.. పేదలు తలచుకుంటే రాజకీయ పార్టీలను గెలిపించాలన్నా, గద్దె దించాలన్నా వారి చేతుల్లోనే ఉంది. ప్రజల సమస్యలను పట్టించుకోకుంటే ఎక్కడి నుంచి వచ్చారో అక్కడికే వెళ్తారు. తెలంగాణ సంపద అందరిదీ అని అంబేద్కర్ చెప్పాడు.. కానీ ఇప్పుడు కొంతమంది చేతుల్లోనే ఆ సంపద ఉండిపోయింది' అని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇక పోస్టర్లు అంటిస్తూ నిరసన తెలుపుతున్న సదరు మహిళను ఎస్పీఎఫ్ సిబ్బంది వెంటనే అదుపులోకి తీసుకున్నారు. సచివాలయం లోపలికి ఆమె ఎలా ప్రవేశించింది ? దీని వెనుక ఎవరి ప్రమేయమైనా ఉందా ? అనే కోణంలో ప్రాథమిక విచారణ జరిపారు. అనంతరం పూర్తి స్థాయి విచారణ కోసం ఆమెను సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి సచివాలయ భద్రతా ఉల్లంఘనలపై దర్యాప్తు ప్రారంభించారు.

# అడ్డొచ్చిన సెంటిమెంట్...

(మొదటి పేజీ తరువాయి)

మినహా పెద్దగా హాజరు శాతం కనిపించటం లేదు. పిల్లల విషయంలో సెంటిమెంట్‌గా భావించి ఈ పునఃప్రారంభ తేదీ అమావాస్య రోజు రావడంతో బడులకు పంపలేదు. అమావాస్య రోజున కొత్త పనులు, చదువులు ప్రారంభించడం మంచిది కాదని తల్లిదండ్రులు భావిస్తున్నారు. తెల్లవారి పంపుదామంటే మంగళవారం అవుతుండడంతో ఈ రెండు రోజులు పిల్లలను ఇంటి వద్దే ఉంచాలని వారు ఆలోచిస్తున్నారు. దీంతో ఈ రోజుల్లో విద్యార్థుల హాజరు తగ్గే అవకాశం ఉంది. కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ముందుగానే అమావాస్యను ఆలోచించి ఈ నెల 17న (బుధవారం), 19న (శుక్రవారం) ప్రారంభించేందుకు నిర్ణయించాయి. దీంతో.. రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు నుంచే విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ తో పాటుగా బ్యాగ్స్.. పుస్తకాలతో ఇచ్చే కిట్స్ సైతం సిద్ధం చేసింది. అయితే.. అమావాస్య సెంటిమెంట్ తో తల్లితండ్రులు తమ పిల్లలను బడికి దూరంగా ఉంచటంతో.. పలు పాఠశాలలు ప్రారంభం అయినా హాజరు కనిపించ లేదు.

# మండల రాములు ఇక లేరు



**వరంగల్ జూన్ 15 (పీపుల్స్‌డైరీ) :** మండల పరుశరాములు, నరసింహారాములు తండ్రిగారైన మండల రాములు పార్థివ దేహానికి 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, బిజెపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం ఇంచార్జి కొల్లూరి యోగానందు, మిత్ర పరపతి సంఘం కమిటీ సభ్యులు జనతా పరపతి సంఘం కమిటీ సభ్యులు మాజీ కార్పొరేటర్ కొంతం తారా మోహన్, కేడల పద్మ జనార్ధన్, నాయిని అశోక్ టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె వేణుగోపాల్, దామరగుట్టల సిమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు షేర్ల అనిల్ కుమార్ పూర్వ మిత్ర పర్పస్ సంఘం కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు దామెరకొండ కరుణాకర్, బొలుగుడ్డు అనిల్ కుమార్, జీనుక రమేష్, విలాసాగరం శ్రీనివాస్, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు బొలిశెట్టి కమలాకర్ గుండు బాబురావు గుండె కిరణ్ తదితరులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించినారు.

# భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ప్రతిష్టంభన

(మొదటి పేజీ తరువాయి)


అధికారులు పట్టువీడకపోవడంతో ఎలాంటి సానుకూల పరిష్కారం లభించకుండానే చర్చలు ముగిశాయి. ఈ సంక్షోభాన్ని పరిష్కరించి, వారిని స్వదేశానికి పంపేందుకు సోమవారం మరొక విడత సరిహద్దు ఉన్నతాధికారుల సమావేశం జరగనుందని బీఎస్ఎఫ్ వర్గాలు వెల్లడించాయి.

**"నదిలో పారేసినా భారత్‌కు వెళ్లేది లేదు".. వైరల్ వీడియో!**

ఇదిలా ఉండగా.. సరిహద్దు శూన్య బిందువు వద్ద చిక్కుకున్న బాధితులకు సంబంధించిన కొన్ని వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. తమ భవిష్యత్తు ఏమవుతుందో తెలియక వారు రోదిస్తున్న దృశ్యాలు ఆ వీడియోల్లో ఉన్నాయి. అందులో ఒక బంగ్లాదేశ్ పౌరుడు మాట్లాడుతూ.. తాము బంగ్లాదేశ్ పౌరులమేనని, ఉపాధి కోసం భారత్‌కు వచ్చామని బహిరంగంగా అంగీకరించాడు. "మేము బంగ్లాదేశీయులమే అనడానికి మా వద్ద పక్కా ఆధారాలు, పత్రాలు ఉన్నాయి. మమ్మల్ని ఇక్కడే చంపి నదిలో పారేసినా సరే.. మేము తిరిగి భారత దేశంలోకి అడుగు పెట్టే ప్రసక్తే లేదు. మా స్వదేశానికి వెళ్లడమే మాకు ముఖ్యం" అని ఆవేదనతో పేర్కొన్నారు.

**చొరబాట్లను అడ్డుకుంటున్న బలగాలు..**

ఇటీవలి కాలంలో బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా భారత సరిహద్దులు దాటడానికి ప్రయత్నిస్తున్న పలువురు చొరబాటుదారులను బీఎస్ఎఫ్ దళాలు సమర్థవంతంగా వెనక్కి పంపించి వేస్తున్నాయి. గడచిన వారం రోజుల్లోనే అస్సాం పోలీసులు, బీఎస్ఎఫ్ సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో దాదాపు 21 మంది చొరబాటుదారులను గుర్తించి సరిహద్దుల్లోనే అడ్డుకున్నారు. ఈ విజయవంతమైన



ఆపరేషన్‌పై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ హర్షం వ్యక్తం చేశారు. అక్రమ చొరబాట్లను సమర్థవంతంగా అడ్డుకుంటున్న భద్రతా బలగాలను ఆయన ఎక్స్ వేదికగా ప్రత్యేకంగా అభినందించారు.

# వోపా ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాల ప్రధానం

**హాజరైన ఎమ్మెల్సీ మదుసూదనా చారి,ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి**



**పీపుల్స్‌డైరీ-వరంగల్ :** విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) వరంగల్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. హనుమకొండ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలోని ధ్యానమంటపంలో అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరామోజు నాగరాజారావు అధ్యక్షతన 2026 సంవత్సరంలో పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, 80 సంవత్సరాలు దాటిన వారికి సహస్ర చంద్ర దర్శన పురస్కారాలు, మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు స్త్రీ శక్తి పురస్కారాలు ప్రధానం చేసే కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ తొలి శాసనసభాపతి, శాసనమండలిలో టిఆర్ఎస్ ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా అతిథులు, నిర్వాహకులు జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మధుసూదనా చారి మాట్లాడుతూ ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులు తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేసే విధంగా ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు ఇప్పటి నుండే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ప్రణాళిక బద్ధంగా ఆ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక స్పృహతో ముందుకు సాగాలని హితువు పలికారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రతిభా పురస్కారాలు అందజేయడం శుభపరిణామం అని, ఇందుకు గాను అవసరమైతే నా వంతు సహకారం కూడా రాబోయే కాలంలో అందిస్తానని అన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేశారు. నిర్వాహకులు ఎమ్మెల్సీ మధుసూదనా చారిని, ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వోపా రాష్ట్ర కన్వీనర్ వేములవాడ ద్రోణాచారి, రాష్ట్ర సలహాదారులు చొల్లేటి కృష్ణమాచార్యులు, రాష్ట్ర కో కన్వీనర్ కట్ట విష్ణువర్ధన్, అసోసియేట్ అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం బిక్షపతి, ఉపాధ్యక్షులు ఆకోజు సురేందర్ రావు, డాక్టర్ వంగాల శాంతి కృష్ణ ఆచార్య, మారేడోజు సదానందచారి, జల్లిపల్లి పెంటయ్య చారి, డాక్టర్ అనసూరి చంద్రమౌళి, డాక్టర్ పొలాస రమేష్, మట్టెవాడ విజయ్ కుమార్, డాక్టర్ శ్రీనివాస చారి, యుగేందర్, రావులకొలను రామ మూర్తి, సంగోజు రవి, శ్రీరామోజు నాగసోమేశ్వర చారి, రాగి రవీందర్, పొన్నోజు ప్రవీణ్, వీణవంక సదానందం,పెందోట సురేష్ కుమార్, మహారాజు భరత్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విభజన సరైన పద్ధతిలో జరగలేదు

(మొదటి పేజీ తరువాయి)

విభజన తర్వాత 12 ఏళ్లు గడిచినా ఆస్తుల పంపకం, వారసత్వ సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని, కాంగ్రెస్ పార్టీ ధోరణి ఏ మాత్రం మారలేదని మండిపడ్డారు.

**జనసేన సభకు అనుమతి ఇవ్వనిది అందుకే**

ఇటీవల హైదరాబాద్‌లో జనసేన సభకు అనుమతి ఇవ్వకపోవడం దీనికి స్పష్టమైన ఉదాహరణ అని చెప్పారు. తెలుగు రాష్ట్రాల నాయకులు ఢిల్లీకి వెళ్లి కేంద్రం మేడలు వంచుతాం అని, మాటలు చెప్పినా, అక్కడికి చేరగానే వాటిని అమలు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లడంలో జనసేన స్పష్టమైన వైఖరి అనుసరిస్తుందని ఆయన పేర్కొన్నారు. విభజన తర్వాత కూడా కొనసాగుతున్న సమస్యలను పరిష్కరించడం ద్వారా రెండు రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేయాలని పవన్ కళ్యాణ్



అన్నారు. అసంతృప్తి, అశాంతితో విభజించిన కాంగ్రెస్ తీరును తప్పుబట్టాం తప్పా, తెలంగాణ ఏర్పాటుకు ఏనాడు జనసేన పార్టీ వ్యతిరేకం కాదు అని మరోమారు పవన్ కళ్యాణ్ స్పష్టం చేసారు.

# చెరువుల చెంత అక్రమ నిర్మాణాల జోరు

- ఎఫ్‌టీఎల్ నిబంధనలకు తూట్లు.. అధికారుల మౌనంపై అనుమానాలు
- మేడ్చల్ ఎర్ర చెరువును కాపాడండి స్థానిక ప్రజలు

**మేడ్చల్, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడంతో పాటు భూగర్భ జలాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించే చెరువులు నేడు అక్రమ నిర్మాణాల బారిన పడుతున్నాయి. ముఖ్యంగా చెరువు కట్టలకు ఆనుకుని, ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) పరిధిలో యథేచ్ఛగా నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత మున్సిపల్, ఇరిగేషన్ శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెరువుల పరిరక్షణకు ప్రత్యేక మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, వాటిని పట్టించుకోకుండా కొందరు వ్యక్తులు భవనాలు, షెడ్లు నిర్మిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాలు ఎర్ర చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయా లేదా అనే అంశంపై అధికారులు స్పష్టత ఇవ్వకపోవడం స్థానికుల్లో అనుమానాలకు తావిస్తోంది.

**తగ్గుతున్న చెరువుల విస్తీర్ణం**

గత కొన్ని సంవత్సరాలుగా పట్టణీకరణ వేగంగా పెరగడంతో చెరువుల పరిధిలో ఆక్రమణలు కూడా పెరుగుతున్నాయి. ఒకప్పుడు వర్షాకాలంలో నిండుగా ఉండే చెరువులు ఇప్పుడు క్రమంగా తమ విస్తీర్ణాన్ని కోల్పోతున్నాయి. చెరువు కట్టలకు ఆనుకుని నిర్మాణాలు పెరగడం వల్ల సహజ నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముంపు ముప్పు పెరిగే అవకాశం

వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసిన సమయంలో చెరువుల పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలు సమీప ప్రాంతాలకు ముప్పుగా మారే అవకాశముంది. నీటి ప్రవాహ మార్గాలు మూసుకుపోవడం వల్ల కాలనీలు, రహదారులు జలమయం కావచ్చని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో చెరువుల ఆక్రమణల కారణంగా ముంపు సమస్యలు తలెత్తిన సంఘటనలను గుర్తు చేస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యమా?**
**లేక మౌన సమ్మతమా?**

అక్రమ నిర్మాణాలు జరుగుతున్న విషయం స్థానికులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పెద్దగా స్పందన కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. నిర్మాణాలకు అవసరమైన అనుమతులు ఉన్నాయా? ఎఫ్‌టీఎల్ నిబంధనలు పాటించబడుతున్నాయా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. చెరువుల పరిరక్షణకు చర్యలు అవసరం చెరువులు కేవలం నీటి నిల్వ కేంద్రాలు మాత్రమే కాదు, పర్యావరణ సమతుల్యతకు ఆధారం. వాటిని కాపాడకపోతే భవిష్యత్తులో నీటి కొరత, భూగర్భ జలాల క్షీణత, వరద సమస్యలు మరింత తీవ్రం అయ్యే ప్రమాదం ఉంది. అందువల్ల చెరువుల పరిధిలో జరుగుతున్న నిర్మాణాలపై ప్రత్యేక సర్వే నిర్వహించి, అక్రమ కట్టడాలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

చెరువులను పరిరక్షించడం ప్రభుత్వ యంత్రాంగం మాత్రమే కాకుండా సమాజం మొత్తం బాధ్యత. ఇప్పటికైనా అధికారులు మేల్కొని చెరువుల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.





పీపుల్స్‌డైరీ
కరీంనగర్
మంగళవారం, 16 జూన్ 2026
సంపుటి : 18, సంచిక : 103


# స్థానిక గిరిజనేతర భూముల్లో, స్థానికేతర గిరిజనుల భూ ఆక్రమణ

- చట్టాలను అడ్డుపెట్టుకుని ఆక్రమణలకు పాల్పడుతున్నారని గిరిజనేతరుల ఆవేధన



**ఏటూరునాగారం జూన్15 (పీపుల్స్ డైరీ) :** ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఐటీడీఏ క్రాస్ రోడ్ రాళ్ళకుంట చెరువు శివారు భూములలో స్థానికేత గిరిజనులు, పూర్వం నుండి ఉంటున్న స్థానిక గిరిజ నేతరుల పంట పొలాల భూముల్లో ఆక్రమణకు పాల్పడు తుండడంతో ఆదివారం ఇరువర్గాల మధ్య ఘర్షణ జరుగు తుందని సమాచారం తెలుసుకున్న ఏటూరు నాగారం ఎస్సై బొంకురి మహేష్ తమ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకున్నారు. స్థానిక గిరిజనేతర రైతులకు, భూఆక్రమణకు వచ్చిన స్థానికేతర గిరిజనులకు నడుమ జరుగుతున్న వాగ్వాదాన్ని అడ్డుకుని విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. స్థానికేతర గిరిజనుల వివరణ ఇలా ఉంది మేము ఆదివాసీయులం ఈ ప్రాంతంలో ఎక్కడి భూములలో అయిన మేము ఉండే హక్కులు రాజ్యాంగం మాకు చట్టాలు కల్పించిందని, అందుకే మేము ఈ భూములలో నివాసాలు ఏర్పాటు చేసుకుంటామని ఎస్సైకి తెలిపారు. స్థానిక గిరిజనేతరుల వివరణ ఇలా ఉంది. మేము పూర్వం నుండి ఈ భూములలో సాగుచేసుకుంటూ జీవనం పొందుతున్నాము ప్రాణాలైన వదిలేస్తాం భూముల జోలికి వస్తే ఊరుకోమని, వేర్వేరు ప్రాంతాల్లోంచి ఇక్కడికి వచ్చి కబ్జాలకు పాల్పడి గిరిజన, గిరిజనేతరులుగా విభజిస్తూ తగాదాలు సృష్టించాలని చూస్తే ఊరుకోమని ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటం చేస్తూ స్థానికేతరుల ఆగడాలను అడ్డుకుంటామని ఎస్సైకి వివరనిచ్చారు. ఇరువర్గాల వివరణ విన్న ఎస్సై ఇలా అన్నారు. ఖాళీగా ఉన్న భూములలో ఈ విధంగా గుడిసెలు వేసుకోవచ్చని మీ వద్ద ఏమైన జీవోలు ఉంటే తీసుకురండీ అంతేకాని ఎలాంటి ఆదారాలు లేకుండా ఇలా ఘర్షణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలుంటాయని ఎస్సై మహేష్ తెలిపారు.

# ఎస్ ఎస్ స్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల వినూత్న కార్యక్రమం



**ఏటూరు నాగారం జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల వద్ద విద్యార్థులకు, ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ ఎస్ ఎస్ స్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల వినూత్న కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఏటూరునాగారం మండల కేంద్రం లోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ప్రధాన ద్వారం వద్ద నూతన విద్యా సంవత్సరం సందర్భంగా ,పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో సోమవారం 91-92 ,2000-01 ఎస్ ఎస్ స్సి బ్యాచ్ ఇదే పాఠశాల లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒక వినూత్న కార్యక్రమం చేప ట్టారు. విద్యార్థులకు, ఉపాధ్యా యులకు చేతికి పుష్పాలు అందించి పునఃప్రారంభం సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన శుభ తరుణంలో పూర్వ విద్యార్థులు స్వాగతం పలుకుతూ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా 91-92 ఎస్ ఎస్ స్సి బ్యాచ్ పూర్వ విద్యార్థి సాయిని మహేశ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువు నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు అందిస్తు న్నారని, చేస్తూ ఇదే పాఠశాల లో ఎందరో విద్యను నేర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించిన సందర్భాలు అనేకం అని,ఇటీవల ఒక విద్యార్థిని జిల్లా ర్యాంకు సాధించడం గొప్ప విశేషం అని అన్నారు. అలాగే ఉపాధ్యాయులు కూడా పిల్లలు కు ప్రభుత్వ విద్యను ప్రేరేపించేలా తల్లిదండ్రులకు తమ వంతు సూచనలు చేయాలని కొనియాడారు. విద్యార్థులకు సూచనలు ఇస్తూ పాఠశాల పునఃప్రారంభం రోజునే వచ్చినందుకు శుభాకాంక్షలు తెలుపుతూ, మీ తోటి వారిని కూడా స్థానిక పాఠశాల లో చేర్పించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ సాంబశివరావు, పూర్వ విద్యార్థులు సాయిని మహేష్, సింధు, బొడ సారయ్య, గంజి రమేష్, చిదరాల హేమ సుందర్, మోడెం చందు, చెన్న తిరుపతి, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయునిలు ,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించాలి



**భూపాలపల్లి జూన్ 15 పీపుల్స్ డైరీ :** జిల్లాలోని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీతో విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్, హెల్త్ కమిటీ సభ్యుడు సామల శ్రీనివాస్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు కుసుమ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజానికి సమాచార వారధులుగా పనిచేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టుల కుటుంబాలు మాత్రం అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యా ఫీజులు భారీగా పెరిగిపోవడంతో జర్నలిస్టులు తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా జిల్లాల్లో పనిచేస్తున్న విలేకరుల ఆదాయం పరిమితంగా ఉండటంతో విద్యా భారం మరింత పెరుగుతోందన్నారు. జర్నలిస్టుల సేవలను గుర్తించి, వారి పిల్లలకు ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల్లో కనీసం 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక విధానం రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారికి కూడా వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జర్నలిస్టులు విజయ్, సుధాకర్, రామా రావు, పవన్‌తో పాటు పలువురు విలేకరులు పాల్గొని వినతిపత్రానికి మద్దతు తెలిపారు. జర్నలిస్టుల పిల్లల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# చెరువుల పునరుద్ధరణే పరిష్కారం.. మేడ్చల్‌లో నీటి సంక్షోభ హెచ్చరిక

- మేడ్చల్‌లో అడుగంటుతున్న భూగర్భ జలాలు- బిజెపి నాయకులు



**మేడ్చల్ జూన్ 15 (పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ పట్టణం వేగంగా విస్తరిస్తున్న నగర ప్రాంతంగా మారుతోంది. నివాస కాలనీలు, అపార్టుమెంట్లు, పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలు పెరుగుతున్న కొద్దీ నీటి అవసరం కూడా భారీగా పెరుగుతోంది. అయితే భూగర్భ జలాల వినియోగం అధికమవుతుండగా, వాటి పునరుద్ధరణకు అవసరమైన చర్యలు మాత్రం ఆశించిన స్థాయిలో జరగడం లేదనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఒకప్పుడు మేడ్చల్ పరిసర ప్రాంతాల్లో ఉన్న చెరువులు, కుంటలు, వాగులు వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంచేవి. కానీ కాలక్రమేణా చెరువులు పూడికతో నిండిపోవడం, ఆక్రమణలకు గురికావడం, వర్షపు నీటి ప్రవాహ మార్గాలు మూసుకుపోవడం వల్ల భూగర్భ జలాల స్థాయి క్రమంగా తగ్గుతోంది. ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో బోర్‌వెల్లు వందల అడుగుల లోతుకు తవ్వినా సరిపడా నీరు లభించడం లేదు. ఇటీవల కురు-స్తున్న వర్షాలు కూడా భూగర్భ జలాలను పెంచే స్థాయిలో నిల్వ కాకుండా వృథాగా వెళ్లిపోతున్నాయి. చెరువుల సామర్థ్యం తగ్గిపోవడం, వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలు లేకపోవడం దీనికి ప్రధాన కారణాలుగా నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మేడ్చల్ డివిజన్ బీజేపీ నాయకులు భూగర్భ జలాల సమస్యపై స్పందిస్తూ మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. చెరువుల్లో పూడికతీత చేపట్టడం, చెరువు కట్టలను బలోపేతం చేయడం, వర్షపు నీటిని నిల్వ చేసే చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలాల స్థాయిని పెంచవచ్చని వారు సూచించారు. పర్యావరణ నిపుణుల అభిప్రాయం ప్రకారం ప్రతి కాలనీ, అపార్టుమెంట్, ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థలో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను తప్పనిసరి చేయాల్సిన అవసరం ఉంది. అలాగే చెరువుల పునరుద్ధరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, ఆక్రమణలను తొలగించి, వర్షపు నీటి మార్గాలను పునరుద్ధరిస్తేనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. నీరు లేకుండా జీవనం అసాధ్యం. అందుకే భూగర్భ జలాల సంరక్షణను కేవలం ప్రభుత్వ బాధ్యతగా కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా భావించాల్సిన సమయం ఆసన్నమైంది. ఇప్పటికైనా సమగ్ర చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో మేడ్చల్ తీవ్రమైన తాగునీటి సంక్షోభాన్ని ఎదుర్కొనే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజావాణి.. ప్రజల సమస్యల పరిష్కారానికి వారధి



**మేడ్చల్, జూన్ 15(పీపుల్స్ డైరీ):-** ప్రభుత్వ పాలనలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి సత్వర పరిష్కారం చూపే వేదికగా ప్రజావాణి కార్యక్రమం నిలుస్తోంది. జిల్లా ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, వినతులను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 95 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశతో ఎంతో వ్యయప్రయాసలతో అధికారులను ఆశ్రయిస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అధికారుల బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం ప్రజల్లో అసంతృప్తికి దారితీస్తుందని, అందువల్ల ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని సూచించారు. అలాగే, తిరస్కరించాల్సిన దరఖాస్తుల విషయంలో కూడా పారదర్శకత పాటించాలని అధికారులకు సూచించారు. తిరస్కరణకు గల కారణాలను అర్జీదారులకు స్పష్టంగా వివరించాలని, తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు.

## ప్రజల ఆశలు -- అధికారుల బాధ్యత

ప్రజావాణి కార్యక్రమం కేవలం వినతులు స్వీకరించే వేదిక మాత్రమే కాదు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి మార్గం చూపే ప్రజాసేవా కార్యక్రమం. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే ప్రతి దరఖాస్తును బాధ్యతగా తీసుకుని, నిర్దిష్ట గడువులో పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

## సత్వర పరిష్కారమే విజయానికి కొలమానం

ప్రజావాణిలో అందిన దరఖాస్తుల సంఖ్య కంటే వాటికి అందించిన పరిష్కారాలే ప్రభుత్వ పనితీరుకు అసలైన కొలమానంగా నిలుస్తాయి. ప్రజల సమస్యలు వేగంగా పరిష్కారమైతే ప్రభుత్వంపై ప్రజల నమ్మకం మరింత పెరుగుతుంది. అందుకే ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగానికి అదనపు కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# రైతుల భూములకు రక్షణ కల్పించాలి

## బడే సులోచన పై చర్యలు తీసుకోవాలి




**ఏటూరు నాగారం జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని ఆకలవారి గణపురం 209 సర్వే నెంబర్లు 1965 నుంచి సాగు చేసుకుంటున్న రైతుల భూముల్లో కొంతమంది ఆదివాసీలు అక్రమంగా కబ్జా చేస్తూ గుడిసెలు వేయడం జరిగిందని ఈ విషయంపై మాకు న్యాయం చేయాలని మాచర్ల వెంకటేశ్వర్లు ఫయాజ్, సరి కొప్పుల శ్రీనివాస్ తదితర రైతులు ఐటిడిఏ పిఓ ను కోరారు. సోమవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వివో కు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడే సులోచన ఐటిడిఏ ఉద్యోగి అయి ఉండి కూడా భూములు కబ్జా చేస్తూ రైతులను బెదిరింపులకు గురిచేస్తుంది. సులోచనతోపాటు పలకగంగ, బొల్లం సారయ్య, గొంది గౌరమ్మ, శమంతకమణి సభ్యులంతా ముఠాగా ఏర్పడి రైతుల భూముల్లో రాత్రికి రాత్రే షెడ్డు వేసి ఈ భూమి మాదే అంటూ దౌర్జన్యానికి దిగుతున్నారన్నారు. చుట్టుపక్క మండలాల నుంచి అనేక మంది గిరిజనులను తీసుకొచ్చి ఉద్దేశ పూరకంగానే గిరిజన భవన్లో ఆశ్రమించి వారిని భూముల మీదికి విసుగొలుపుతుందన్నారు. పేదల మైనా మేము ఆ భూములను సాగు చేసుకుంటూ బతుకుతున్నామన్నారు. మా భూములకు రక్షణ కల్పించి మాకు న్యాయం చేయాలని ఐటిడిఏ ఎదుట వారి గోడును వెళ్ల బోసుకున్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి




**భూపాలపల్లి జూన్ 15 పీపుల్స్ డైరీ :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 66 దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించడానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యలు పరుష్కారం కోరుతూ ప్రజలు అందచేసిన దరఖాస్తులు జాప్యం చేయకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును అధికారులు వ్యక్తి గతంగా పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. వచ్చే సోమవారం వరకు వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తు దరఖాస్తుదారునికి రశీదు అందజేయాలని, తద్వారా సమస్యల పరిష్కారం పట్ల పారదర్శకత నెలకొల్పాలని ఆదేశించారు. అదేవిధంగా, దరఖాస్తులు అన్ని శాఖల అధికారులు తీసుకున్న చర్యల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతగా తీసుకుని, నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. పరిష్కారంలో ఆలస్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్ఓ వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై గ్రీవెన్స్ లో వినతి



**సింగరేణి (కారేపల్లి) జూన్ 15 (పీపుల్స్ డైరీ):** వ్యవసాయ సీజన్ ఆరంభమవుతున్న తరుణంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ లో అధికారి మరియు మండల తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జ రామారావు మాట్లాడితు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ప్రత్తి,మిర్చి,వరి,ఇతర విత్తనాలు నాణ్యమైనవి సబ్సిడీ ధరలకు సరఫరా చేయాలని, ప్రభుత్వం కొనుగోలు చేసిన మొక్కజొన్న, వరి ధాన్యానికి సంబంధించిన డబ్బులు వెంటనే విడుదల చేయాలని పెండింగ్ లో ఉన్న రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేసి పంట సాయానికి ఉపయోగపడాలని, ఖరీఫ్ సీజన్లో రైతు భరోసా సహాయం అందించాలని, కొరతను నివారించే విధంగా చర్యలు తీసుకోవాలని యాప్ పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని, పెరిగిన ఎరువుల ధరలను తగ్గించాలని, కుంటలు, చెరువుల కింద ఉన్న పంట కాలవలను మరమ్మతులు చేయించలని రైతులకు ఉపయోగపడే డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ముండ్ల ఏకాంబరం, సీనియర్ నాయకులు తలారి దేవప్రకాష్, సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర, వాసం భాస్కర్, మధుర, కోల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకొని వ్యక్తి మృతి



**సైదాపూర్ జూన్ 15 ( పీపుల్స్ డైరీ) :** వ్యవసాయ బావి వద్ద ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన కోల్ల రాజిరెడ్డి 52అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో కృంగిపోయి సోమవారం రోజున ఉదయం 11 గంటలకు ఆకునూరు శివారులోని తన వ్యవసాయ భావి వద్ద గల మామిడి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు మృతుడు రాజిరెడ్డి వ్యవసాయం చేసుకుంటూనే సైదాపూర్ మండల కేంద్రంలో ద్విచక్ర వాహన మెకానిక్గా పని చేసేవాడని తెలిపారు ఆర్థిక ఇబ్బందులతోనే నా భర్త మృతి చెందినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొప్పుల స్వాతి తెలిపారు

పీపుల్స్ డైరీ
కరీంనగర్
మంగళవారం, 16 జూన్ 2026
సంపుటి : 18, సంచిక : 103


## కెటికె-5 గనిలో బ్లాస్టింగ్ ప్రమాదం:కార్మికుడికి గాయాలు



**జయశంకర్ భూపాలపల్లి జూన్ 15 పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-5 గనిలో పెద్ద ప్రమాదం తప్పింది. బొగ్గు ఉత్పత్తి కోసం బ్లాస్టింగ్ చేస్తుండగా మందుగుండు చేతిలోనే పేలింది. గని లోపల 13వ లెవెల్‌లో ఈ ఘటన జరిగింది. షార్ట్ ఫైరర్‌గా పనిచేస్తున్న శ్రీరాముల ప్రదీప్ చేతిలో పూర్ణిమ అకస్మాత్తుగా పేలింది. దీంతో ప్రదీప్ ఎడమ చేతికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే తోటి కార్మికులు స్పందించారు. గాయపడిన ప్రదీప్‌ను వెంటనే భూపాలపల్లి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడికి వైద్యం అందుతోంది. విషయం తెలుసుకున్న సింగరేణి ఉన్నతాధికారులు గనికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరుపై విచారణ చేపట్టారు. భద్రతా నిబంధనలు పాటించారా లేదా అనే కోణంలో ఆరా తీస్తున్నారు. కెటికె-5 గనిలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. గని కార్మికుల భద్రతపై అధికారులు మరింత దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

## ఘనంగా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు




**సింగరేణి (కారేపల్లి) జూన్ 15(పీపుల్స్ డైరీ):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకుని సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్య రంజిత్ కుమార్ , జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ్మూర్తి, అడ్డ గోడ ఐలయ్య యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సేవలను కొనియాడుతూ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన తోటకూరి రాంబాబుని పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడగ, పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## తాడికల్‌లో పాల డైరీ నూతన కమిటీ

### డైరీ అధ్యక్షులు కొరిమి తిరుపతి.



**శంకరపట్నం జూన్ 15 పీపుల్స్ డైరీ :** మండలంలోని తాడికల్ గ్రామంలో కరీంనగర్ పాల డైరీ అధ్యక్షులుగా కొరిమి తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా కోరిమిసాయి సభ్యులుగా జంగిలి రాములు, చామంతుల నర్సయ్య, మొలుగురి రామస్వామి, మొలుగురి శ్రీనివాస్, ఎం డి అంకుషా, జోడు ఓదెలు, జోడు సతీష్, ఎం శ్రీనివాస్, గడ్డి రాజయ్య,లను ఎకగ్రి వంగాఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కోరిమి తిరుపతి. మాట్లాడుతూ పాడి రైతు లకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానాని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరి సిబ్బంది మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీతా కార్మికుడు మృతి



**రేగొండ జూన్ 15 పీపుల్స్ డైరీ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేగొండ గ్రామానికి చెందిన గీతా కార్మికుడు గండి సదయ్య (55) సోమవారం ఉదయం తాటి చెట్టు పై నుండి పడి మృతి చెందాడు. వృత్తిరీత్యా సదయ్య తాడిచెట్టు ఎక్కి కిందికి దిగే క్రమంలో మోకు జారి ప్రమాదవశాత్తు కింద పడడంతో సదయ్య తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గీతా కార్మిక సంఘం నాయకులు కోరారు. మృతుడు సదయ్య నివాసంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కోసం వినతి

### కీసర గ్రామ పంచాయతీ మాజీ వార్డ్ సభ్యులు తుడుం శ్రీనివాస్



**మేడ్చల్ జూన్ 15 :** కీసర డివిజన్ -1 పరిధిలోని కీసర గ్రామ ఎస్సీ స్మశాన వాటికలో మౌలిక సదు-పాయాల కల్పన కోసం గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు తుడుం శ్రీనివాస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణి కార్యక్రమంలో మరోసారి వినతి పత్రం సమర్పించారు. స్మశాన వాటికలో అసంపూర్తిగా ఉన్న స్నానాల గదులను పూర్తి చేయడంతో పాటు మహిళలు, ప్రజలు గౌరవప్రదంగా వినియోగించుకునే విధంగా సదుపాయాలు కల్పించాలని కోరారు. అలాగే పచ్చదనం కోసం మొక్కలు నాటడం, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంత్యక్రియలకు వచ్చే ప్రజల కోసం వేయిటింగ్ రూమ్, తాగునీరు, డ్రైనేజీ, శానిటేషన్ వంటి ప్రాథమిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో హైమాస్ట్ లైట్లు వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. గత మూడు నెలలుగా అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని పేర్కొంటూ, అధికారులు స్మశాన వాటికను పరిశీలించి వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలని తుడుం శ్రీనివాస్ డిమాండ్ చేశారు

# ఎర్ర చెరువు అభివృద్ధి నూతన రహదారి నిర్మాణానికి వినతి



**మేడ్చల్, జూన్ 15(పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ పట్టణ అభివృద్ధి, భూగర్భ జలాల సంరక్షణ లక్ష్యంగా ఎర్ర చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడంతో పాటు హౌసింగ్ బోర్డు నుంచి లైబ్రరీ వరకు నూతన రహదారి నిర్మాణం చేపట్టాలని మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ నాయకులు డిప్యూటీ కమిషనర్‌ను కోరారు. మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సోమవారం డిప్యూటీ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎర్ర చెరువులో పేరుకుపోయిన పూడికను తొలగించడం ద్వారా భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే చెరువులోకి డ్రైనేజీ నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని, ఆధునిక లైటింగ్ సదు-పాయాలు కల్పించాలని కోరారు. అదే విధంగా హౌసింగ్ బోర్డు నుంచి లైబ్రరీ వరకు ఉన్న మార్గం మేడ్చల్ రైల్వే స్టేషన్‌తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో తక్షణమే నూతన రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా జిల్లా నాయకులు బొజ్జ రాఘవ రెడ్డి, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కానుకంటి వంశీ విజయ్ వంజరి, జకట ప్రేమదాసు, ఉపాధ్యక్షులు మైసరి రాజు వంజరి, సర్వేశ్వర రెడ్డి, కార్యదర్శులు సురేందర్ రెడ్డి, విష్ణు, కార్యవర్గ సభ్యులు శ్రీపాల్, సీనియర్ నాయకులు థాత్రిక లక్ష్మణ్ వంజరి, పాతూరి సుధాకర్ రెడ్డి, కవి రాజు, బీజేపీ యువ మోర్చా కార్యదర్శి భరత్ వంజరితో పాటు చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, మహేష్ గౌలికర్, బొజ్జ వంశీ రెడ్డి, మామిళ్ళ నర్సింగ్ రావు, ఎన్.ఎస్. గౌడ్, బాబు గౌడ్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. తుమ్మ చెరువు అభివృద్ధి, రహదారి నిర్మాణం వంటి అంశాలు అమలైతే మేడ్చల్ పట్టణంలో మౌలిక వసతులు మెరుగుపడటంతో పాటు భూగర్భ జలాల పరిరక్షణకు కూడా దోహదపడుతుందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

# రోహింగ్యా ముస్లింలను గుర్తించి చర్యలు తీసుకోవాలి

### కావేరి శ్రీధర్ ముదిరాజ్



**మేడ్చల్ జూన్ 15(పీపుల్స్ డైరీ):-** గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలో అధికారిక గుర్తింపు పత్రాలు లేకుండా అక్రమంగా నివసిస్తున్న వ్యక్తులపై సమగ్ర విచారణ చేపట్టి, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ గుండ్లపోచంపల్లి డివిజన్ అధ్యక్షుడు కావేరి శ్రీధర్ ముదిరాజ్ పోలీసులను కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డివిజన్ పరిధిలోని పలు నిర్మాణ సంస్థలు, లేబర్ క్యాంపులు, అద్దె ఇళ్లలో కొందరు అనుమానాస్పద వ్యక్తులు స్థానికుల గుర్తింపుతో సంచరిస్తున్నట్లు ప్రజల ద్వారా సమాచారం అందిందన్నారు. దేశ భద్రత, స్థానిక శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా సంబంధిత అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. బయోమెట్రిక్ వివరాలు, ఆధార్ కార్డులు మరియు ఇతర గుర్తింపు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించడం ద్వారా చట్టబద్ధంగా నివసిస్తున్న వారిని, అక్రమంగా నివసిస్తున్న వారిని గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నకిలీ పత్రాలతో ఎవరైనా స్థానికంగా స్థిరపడితే ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలో సమగ్ర గ్రౌండ్ వెరిఫికేషన్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి చింతలపూడి రామారావు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు. అక్రమ వలసలు లేదా వ్యక్తుల గుర్తింపుకు సంబంధించిన అంశాలు సంబంధిత ప్రభుత్వ, పోలీసు శాఖల విచారణ ద్వారా మాత్రమే నిర్ధారించబడతాయి. చట్టబద్ధమైన ఆధారాల ఆధారంగా అధికారులు తగిన చర్యలు తీసుకుంటారు.

# ఆరోగ్య కార్యక్రమాలు విజయవంతం చేయాలి-అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**భూపాలపల్లి జూన్ 15 పీపుల్స్ డైరీ :** పల్స్ పోలియో, జాతీయ నులిపురుగుల నిర్మూలన మరియు డయేరియా నివారణ, పొగాకు వినియోగం మానేయడం, సీజనల్ వ్యాధులు ప్రబల కుండా తగు జాగ్రత్తలు పాటించడం వంటి తదితర అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయంలో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టబోయే ప్రతిష్టాత్మక ఆరోగ్య కార్యక్రమాలను అన్ని శాఖల అధికారులు భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని సూచించారు. 0-5 సంవత్సరాలున్న చిన్నారులకు పల్స్ పోలియో జూన్ 28 ఆదివారం నిర్భహించడం జరుగుతుందని తెలిపారు. అనివార్య కారణాల వల్ల 28వ తేదీన పోలియో చుక్కలు వేయించని చిన్నారులను గుర్తించేందుకు జూన్ 29, 30 తేదీలలో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 34728 మంది చిన్నారులను గుర్తించి నట్లు తెలిపారు. అలాగే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం జూలై 13 సందర్భంగా 1-19 సంవత్సరాలు వయస్సున్న 70773 మందిని గుర్తించి నులిపురుగుల నివారణకు అల్బెన్డ జోల్ మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిగిలిపోయిన పిల్లల కోసం జూలై 20న మాపప్ డే నిర్వహించి మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. నులిపురుగుల వల్ల అనీమియా వ్యాప్తి జరుగుతుందని, తద్వారా రక్త హీనత పెరిగి అనారోగ్యం బారిన పడుతున్నారని సర్వరోగ నివారణకు తప్పని సరి అల్బెన్డ జోల్ మాత్రలు వేయాలని తెలిపారు. ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు అంగన్ వాడి చిన్నారులకు వైద్య సిబ్బంది సూచనలు మేరకు మాత్రలు ఇవ్వాలని అన్నారు. స్టాప్ డయేరియా క్యాంపెయిన్ లో భాగంగా జూన్ 16 నుండి జూలై 31 వరకు జిల్లా వ్యాప్తంగా డయేరియా (అతిసార) నివారణ ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించేలా అవగహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. దోమలు కొట్టడం వల్ల మలేరియా, డెంగీ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారని అందువల్ల దోమలు వ్యాప్తి జరుగకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా అవగహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నీళ్లు నిల్వ లేకుండా ప్రతి కుటుంబం ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. దోమలు నివారణ ఎంతో ముఖ్యమని మురుగునీరు ఉన్న ప్రాంతాల్లో దోమలు వ్యాప్తి జరుగకుండా ఆయిల్ బాల్స్ వేయడం, థీమోపాస్ ద్రావణం చల్లాలని తెలిపారు. వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని ఆహారం తినే ముందు చేతులు పరిశుభ్రంగా సబ్బుతో కడగాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్ఓ వసంత కుమారి, జిల్లా వైద్యాధికారి డా మధు సూదన్, ఆర్డిఓ హరికృష్ణ, డిపిఓ శ్రీలత, ఇంటర్ మీడియట్ అధికారి వెంకన్న, మున్సిపల్, సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అత్వెల్లిలో నీటి కష్టాలు పరిష్కారం కోసం ప్రజల ఎదురుచూపులు

- తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ఇబ్బందుల్లో ప్రజలు అధికారులకు మాజీ కౌన్సిలర్ల వినతి



**మేడ్చల్ జూన్ 15 (పీపుల్స్ డైరీ):-** నీరు లేక జీవనం అసాధ్యం. అలాంటి తాగునీటి సమస్యతో మేడ్చల్ సర్కిల్ పరిధిలోని 298వ డివిజన్ అత్వెల్లి ప్రాంత ప్రజలు గత కొన్ని రోజులుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా 1, 2, 3 వార్డుల్లో తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో కుటుంబాల దైనందిన జీవనం అస్తవ్యస్తమవుతోంది. మహిళలపై అధిక భారం ఇళ్లకు నీరు రాకపోవడంతో మహిళలు దూర ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదయం నుంచి నీటి కోసం వేచి ఉండటం, ట్యాంకర్లపై ఆధారపడటం వంటి సమస్యలు రోజువారీగా మారాయి. దీంతో కుటుంబాల నిర్వహణపై అదనపు భారం పడుతోంది. రాఘవేంద్ర నగర్‌తో పాటు పలు కాలనీల్లో ఇబ్బందులు పాత అత్వెల్లిలోని రాఘవేంద్ర నగర్ కాలనీతో పాటు సమీపంలోని పలు సబ్ కాలనీల్లో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. తాగునీటి కొరత కారణంగా ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయించాల్సి వస్తోంది. సమస్య పరిష్కారం కోసం మాజీ కౌన్సిలర్ల చొరవ ప్రజల ఇబ్బందులను గుర్తించిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు శ్రావణ్ కుమార్ గుప్తా, జాకట దేవరాజ్, నారెడ్డి రవీందర్ రెడ్డిలు మేడ్చల్ మున్సిపల్ కార్పొరేషన్ జోన్ డిప్యూటీ కమిషనర్ సుధాం ష్‌ను కలిసి సమస్యను వివరించారు. తాగునీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించి ప్రజలకు క్రమబద్ధంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పిం చారు. ప్రజల ప్రాథమిక హక్కు తాగునీరు ప్రజల ప్రాథమిక అవసరం మాత్రమే కాకుండా ఆరోగ్యకర జీవనానికి అత్యంత కీలకమైన అంశం. నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడితే ప్రజారోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటు న్నారు. అధికారుల హామీ సమస్యపై స్పందించిన డిప్యూటీ కమిషనర్ సుధాంష్, తాగునీటి సమస్యను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో స్థానిక ప్రజలు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందనే ఆశాభావంతో ఎదురుచూ స్తున్నారు. ప్రజల ఆకాంక్ష అత్వెల్లి ప్రజలు తాత్కాలిక చర్యలకే పరిమితం కాకుండా భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. అధికారులు ఇచ్చిన హామీ ఎంత త్వరగా కార్యరూపం దాల్చుతుందో చూడాల్సి ఉంది.

# ప్రీ ప్రైమరీ స్కూల్ ను ప్రారంభించిన ఎం.ఈ. ఓ



**ఎల్కతుర్తి జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బి.సీ. కాలని లో సోమవారం ప్రీ ప్రైమరీ సెంటర్ ను మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ, సర్పంచ్ లావణ్య లు సంయుక్తంగా కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ లో పిల్లలకు ఆట పాటలతో విద్యను అందిస్తారని, గ్రామం లోని తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను ప్రీ ప్రైమరీ కేంద్రానికి పంపించి వారి భవిష్యత్ కు బంగారు బాటలు వేయాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లావణ్య, పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు విజయ, సీఆర్పీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ మహిళా జనరల్ సెక్రటరీగా దేవసాని ప్రియదర్శిని నియామకం



**హుజూరాబాద్, జూన్ 15: (పీపుల్స్ డైరీ) :** రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య గారి నేతృత్వంలో హుజూరాబాద్ నియోజకవర్గ మహిళా జనరల్ సెక్రటరీగా దేవసాని ప్రియదర్శినిని నియమించారు. బీసీ, జేఏసీ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు నీలం వెంకటేశం, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు రాందేవ్, కరీంనగర్--పెద్దపల్లి ఉమ్మడి జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిలు యాదవ్ ఆధ్వర్యంలో ఈ నియామక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దేవసాని ప్రియదర్శిని నియామకంపై పలువురు నాయ కులు హర్షం వ్యక్తం చేశారు. హుజురాబాద్ బీసీ జేఏసీ అధ్యక్షుడు సందేల వెంకన్న, గౌరవ అధ్యక్షుడు చందు పట్ల జనార్ధన్, ఆలేటి రవీందర్, ఆకుల సదానందం, ఎర్ర బుజ్జ నారాయణ, బండారి శ్రీనివాస్, ఉప్పు శ్రీనివాస్, చిలుకమారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, కోశాధికారి ఇప్పలపల్లి చంద్రశేఖర్ తదితరులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మహాత్మా జ్యోతిబా పూలే ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షుడు బుర్ర కుమార్ గౌడ్, తాళ్లపెల్లి అమరేందర్ గౌడ్, సురేందర్, భిక్షపతి, కుమార్ యాదవ్, గరవేణి శ్రీకాంత్, కొలిపాక క్రాంతి, మామునూరి ప్రవీణ్, నడిగోటి రమేష్ తదితరులు సంతోషం వ్యక్తం చేస్తూ, దేవసాని ప్రియదర్శిని తన పదవికి న్యాయం చేస్తూ మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ నియామకం ద్వారా హుజూరాబాద్ ప్రాంతంలో మహిళల భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# హుజూరాబాద్ ప్రభుత్వ కళాశాల గ్రౌండ్ భూమిని కబ్జాల నుంచి రక్షించాలి



బీజేపీ నాయకుల నిరసన.. ఆర్డీవోకు వినతిపత్రం

**హుజూరాబాద్, జూన్ 15: (పీపుల్స్ డైరీ) :** హుజూరాబాద్ పట్టణ నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ ఇంటర్ మరియు డిగ్రీ కళాశాల గ్రౌండ్‌కు చెందిన విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాల నుంచి రక్షించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ హుజూరాబాద్ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాల గ్రౌండ్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి, ఆర్డీవో జలకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తూర్పాటి రాజు మాట్లాడుతూ, వేలాది మంది విద్యార్థులు క్రీడా కార్యకలాపాల కోసం ఉపయోగిస్తున్న కళాశాల గ్రౌండ్‌పై కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రజలు, విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. కళాశాలలకు సెలవులు ఉన్న సమయంలో జేసీబీలతో భూమిని చదును చేయడం ద్వారా ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఈ నేపథ్యంలో కళాశాల గ్రౌండ్‌కు వెంటనే అధికారిక సర్వే నిర్వహించి స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేయాలని, గ్రౌండ్ చుట్టూ శాశ్వత ప్రహరీ గోడ నిర్మించాలని, కబ్జాకు ప్రయత్నించిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు సమర్పించిన వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి అని, వాటి పరిరక్షణ ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల క్రీడా అవసరాలు, భవిష్యత్ తరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు రావుల వేణు, పట్టణ మాజీ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు, సెంట్రల్ ఫిలిం బోర్డ్ సభ్యుడు సబ్బని రమేష్, నాయకులు యాంసాని శశిధర్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, యాళ్ల సంజీవరెడ్డి, అంకటి వాసు, బోరగాల సారయ్య, కొడిమ్యాల పవన్, కొలిపాక వెంకటేష్, పదారి సుమన్, కొలుగూరి అనిల్, మోటపోతుల రాకేష్, క్యాస వెంకటేష్, దోరి ఐలయ్య, పర్థం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అవంతి బార్ సమీపంలోని పెద్ద మోరీ పరిశీలన

## మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని మనోజ్ రావు, కమిషనర్ కిషన్ తనిఖీ



**హుజురాబాద్, జూన్ 15: (పీపుల్స్ డైరీ) :** హుజురాబాద్ పట్టణంలోని అవంతి బార్ సమీపంలో ఉన్న పెద్ద మోరీని మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని మనోజ్ రావు, మున్సిపల్ కమిషనర్ కిషన్ కలిసి సోమవారం పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి పారుదల వ్యవస్థను మెరుగు పరిచే చర్యల్లో భాగంగా మోరీలో పేరుకుపోయిన మట్టిని, చెత్తను జేసీబీ సహాయంతో తొలగించే పనులను వారు పరిశీలించారు. మోరీ శుభ్రపరిచే పనులు వేగంగా పూర్తి చేసి, వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య నిర్వహణ పనులు నిరంతరం కొనసాగుతాయని చైర్‌పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ నరేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ బబిత



**సైదాపూర్ జూన్ 15 (. పీపుల్స్ డైరీ) :** సైదాపూర్ మండలం పెర్కపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల లో సోమవారం రోజున ప్రారంభం కాగా ప్రాథమిక హై స్కూల్ పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ పోతరాజు బబిత ప్రధానోపాధ్యాయు రాలు కే ఉమాదేవి తో సంయుక్తంగా కలిసి ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. అనంతరం సర్పంచి బాబితా మాట్లాడుతూ ఫ్రీ ప్రైమరీ లో ప్రాథమిక పాఠశాల హై స్కూల్ విద్యార్థులను నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు , గ్రామం లోని తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు విద్యను అభ్యసించేందుకు పంపించి వారి భవిష్యత్ కు బంగారు బాటలు వేయాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఉమాదేవి ప్రభావతి ప్రతిభ లక్ష్మి సౌజన్య నీరజ అంజయ్య మురళీ మనోహర్ గణేష్ శ్రీలత విద్యార్థినిలు పాలుగోన్నారు

# హెల్త్ కార్డులను తక్షణమే అమలు చేయాలి

## టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఖాద్రీ విజ్ఞప్తి.



**శంకరపట్నం జూన్:15 పీపుల్స్ డైరీ :** ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు సంబంధించిన హెల్త్ కార్డుల మార్గదర్శకాలు, స్పష్టమైన విధివిధానాలు రూపొందించి తక్షణమే మంజూరు చేసి అమలు చేయాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ.ఖాద్రీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ మే నెల వేతనం నుండి 1.5 శాతం ఈహెచ్ఎస్ చందా వసూలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు మార్గదర్శకాలు రూపొందించకపోవడం శోచనీయమన్నారు. చూస్తుండగానే జూన్ నెలలో కూడా డిడక్ట్ అవుతాయని క్షేత్ర స్థాయిలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల గుండెలు పగిలేలా విలవిల లాడుతున్నారని, వెంటనే అన్ని రోగాలకు చికిత్స అన్ని కార్పోరేట్ ఆసుపత్రులలో అమలయ్యే విధంగా ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల కుదింపు , ఉపాధ్యాయుల రేషనలైజేషన్ విషయంలో పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. బడుగు బలహీన వర్గాల పిల్లలకు విద్య అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో 1-9 విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలని, 60 మంది విద్యార్థులకు 5 గురు ఉపాధ్యాయులు ఉండాలని, ఆపైన ప్రతి 20 మందికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని తెలిపారు. ప్రతి తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని కోరారు. ఉపాధ్యాయుల సంఖ్యలో అసమతుల్యత, పనిభారం తదితర కారణాల దృష్ట్యా కాంప్లెక్స్ సమావేశాలను 6 నుండి 3 కు కుదించాలని ఖాద్రీ కోరారు.

# కొత్త విద్యా సంవత్సరానికి విద్యార్థులకు ఘనస్వాగతం

## పూలు, ముగ్గులతో విద్యార్థులను ఆహ్వానించిన ఉపాధ్యాయులు



**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 15:** 2026-27 విద్యా సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఘన స్వాగతం పలికారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు పూలతో, చప్పట్లతో ఆహ్వానం తెలుపుతూ ఆత్మీయ స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రవేశ ద్వారం వద్ద రంగురంగుల ముగ్గులు, అలంకరణలు ఏర్పాటు చేసి విద్యార్థులను ఆహ్లాదకర వాతావరణంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆహ్వానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం కె. వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, ప్రతి విద్యార్థి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొత్త విద్యా సంవత్సరాన్ని ఉత్సాహంగా ప్రారంభించిన విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఆనందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరారెడ్డి, వెంకటరమణారెడ్డి, సువర్ణలీల, రాజేందర్, మార్కండేయ, శ్రీధర్, రమేష్, రాజమౌళి, సుబాష్, వెంకటమల్లు, రజిత, నర్సింహులు, పీడీ శ్రీనివాస్, సీఆర్పీలు జ్యోత్స్న, స్వప్న, బాస్కర్, రజిత పాల్గొన్నారు.

# నేటి నుంచి యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం

## రైతులు సాగు విస్తీర్ణ వివరాలను సక్రమంగా నమోదు చేయాలి-వేల్పుల పూజ మండల వ్యవసాయ అధికారి



**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 15:** రైతులకు యూరియా పంపిణీని పారదర్శకంగా, సక్రమంగా నిర్వహించేందుకు మంగళవారం (జూన్ 16) నుంచి యూరియా బుకింగ్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు హుస్నాబాద్ మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియా బుకింగ్ సమయంలో రైతులు తమ పంట సాగు విస్తీర్ణ నిర్ధారణ ప్రక్రియలో సాగుకు అనుకూలమైన మొత్తం భూమి విస్తీర్ణాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. తప్పుడు వివరాలు నమోదు చేయకుండా, వాస్తవ సాగు వివరాలను మాత్రమే నమోదు చేయాలని కోరారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నిబంధనల ప్రకారం అవసరమైన యూరియాను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. యూరియా బుకింగ్ ప్రక్రియలో వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, సంబంధిత సిబ్బంది రైతులకు పూర్తి సహకారం అందిస్తారని చెప్పారు. అందరు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యూరియా బుకింగ్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని, వ్యవసాయ శాఖకు సహకరించాలని మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాల పంపిణీ



**సింగరేణి (కారేపల్లి) జూన్ 15(పీపుల్స్ డైరీ):** తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అందిస్తున్న పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం సోమవారం గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని గాదెపాడు ఎంపియుపిఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ రంజిత్ కుమార్, ఉపసర్పంచ్ ఉపేందర్, ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు అందించిన సదు-పాయాలను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# 32 వ డివిజన్ లో అల్పాహార పథకం ప్రారంభం



**వరంగల్, పీపుల్స్‌డైరీ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాపకంగా ప్రవేశపెట్టిన ఉచిత బ్రేక్ ఫాస్ట్ స్కీంను సోమవారం 32 వ డివిజన్ లో ఆకారపు వీరలక్ష్మి పాఠశాల లో మాజీ కార్పొరేటర్ పల్లం పద్మ రవి ప్రారంభించారు పాఠశాల పునః ప్రారంభం కావడంతో ఉచిత బ్రేక్ ఫాస్ట్ పిల్లలకు అందించడం జరిగిందని రాష్ట్ర మంత్రి కొండ సురేఖ మురళీధర్ సహకారంతో పిల్లలందరూ పోషక ఆహార లోపాన్ని నేరుగా ఎదుర్కోడానికి విద్యార్థుల హాజరును మెరుగుపరచడానికి విద్యాశాఖ పున ప్రారంభంతో ప్రభుత్వ ఉచిత అల్పాహారం పథకాన్ని ప్రారంభించిందని అన్నారు ప్రతిరోజు అల్పాహారం తో పాటు మధ్యాహ్న భోజనం పథకం మెరుగు పరిచే విధంగా ఉంటుందని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కవిత ఉపాధ్యాయులు రాణి,రాధిక, మురళీధర్,రమేష్, శ్రీనివాస్,సుభద్ర,సరితజగదీష్, నాగవెల్లి సంపత్ తదితరులు డివిజన్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉప సర్పంచ్ పదవి తొలగించాలి

## ఐ కే పి గన్ని సంచుల దుర్వినియోగం -సీడ్ ఆర్గానైజర్ గా చెలామణి



**ఎల్కతుర్తి జూన్ 15 (పీపుల్స్ డైరీ):** మండల కేంద్రంలోని పెంచికలపేట గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ మర్రి అశోక్ ఐకెపి గన్ని సంచుల దుర్వినియోగానికి పాల్పడినట్టు పెంచికలపేట గ్రామానికి చెందిన జి మధుకర్ రెడ్డి , డి ప్రవీణ్ లు హనుమకొండ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్టు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రబీ సీజన్లో రైతులకు ఇవ్వవలసిన గన్ని సంచులను మర్రి అశోక్ తాను ఉప సర్పంచ్ అని అధికారులను మభ్యపెట్టి అతను ఓ కంపెనీకి సీడ్ ఆర్గనైజర్ గా పని చేస్తూ 500 గన్ని సంచులను ఐ కే పి నిర్వాహకుల నుండి తీసుకొని తన సొంతానికి వాడుకున్నాడని తెలిపారు. రైతులకు ఉపయోగపడాల్సిన గన్ని సంచులను దుర్వినియోగం చేసిన మర్రి అశోక్ ఉపసర్పంచ్ ని పదవి నుండి తొలగించాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. ఐకెపి నిర్వాహకుల నుండి తీసుకువచ్చిన 500 గన్ని సంచులను నుండి 400 సంచులు రైతులకు ఇచ్చానని మిగిలిన 100 సంచులను నిర్వాహకులు మధుకు తిరిగి అప్పగించినట్లు మర్రి అశోక్ తెలిపారు. తాను ఎలాంటి దుర్వినియోగానికి పాల్పడలేదని నాపైన కొందరు వ్యక్తులు రాజకీయపరమైన కుట్రలు చేస్తున్నారని అన్నారు.

# సంతకాల సేకరణ

## సిఐటీయు అనుబంధ హమాలి కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో..



**వీణవంక జూన్ 15(పీపుల్స్ డైరీ ) :** మండల కేంద్రంలో హమాలి కార్మికులకు ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను హమాలి కార్మికులకు అందించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు అనుబంధ హమాలి యూనియన్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ, హమాలి కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, సామాజిక భద్రత, ఆరోగ్య, ప్రమాద బీమా, పెన్షన్ తదితర సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో హమాలి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలియజేశారు. కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలను మరింత విస్తృతం చేస్తామని. మంత్రి రవి, ఎల్లయ్య, రెడ్డి రాజుల రమేష్, శ్రీను, లక్ష్మణ్, యార రమేష్, హెచ్ సమ్మయ్య, నీలం రాజయ్య, నెల్లూరు రమేష్ తదితర నాయకులు వారు తెలిపారు.

# ఆర్థిక ఇబ్బందులుతో ఆత్మహత్య



**వీణవంక జూన్ 15(పీపుల్స్ డైరీ ) :** మామిడాల పల్లి గ్రామంలో రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబం. గత 2 సంవత్సరాల క్రితమే తన తండ్రి అనారోగ్యం తో చనిపోయాడు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మామిడాలపల్లి గ్రామస్తుడు సింగరవేణి సుధాకర్ ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. తెలిసి తెలియక తొందరపాటు నిర్ణయం వల్ల తన కుటుంబం రోడ్డున పడినట్లు అయ్యింది. అందుకు ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవడానికి మన వంతు ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి అండగా నిలుద్దాం అని అమ్మ ఫౌండేషన్ ముందుకు వచ్చింది అందుకు దాతలు మీకు తోచిన సహాయం చేసి ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని వారు అన్నారు. ఫోన్ పే నెంబర్స్ 8688129272, 9989737010

# పునః ప్రారంభమైన మల్లన్న పల్లి పాఠశాల



**వీణవంక జూన్ 15( పీపుల్స్ డైరీ) :** మండలంలోని మల్లన్న పల్లి గ్రామం లో గతంలో విద్యార్థులు లేక మూతబడిన ప్రాథమిక పాఠశాలను గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన మధుకర్ రెడ్డి మండల విద్యాధికారి ఎస్. శోభారాణి గ్రామస్తుల సహకారంతో ప్రైవేటు పాఠశాలకు వెళ్ళుచున్న 19 మంది విద్యార్థులతో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. ప్రశాంత్ రెడ్డి కలిసి పాఠశాలను ప్రారంభించారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ గ్రామస్తుల స్ఫూర్తితో తీసుకొని జిల్లాలోని అన్ని పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచవలసిందిగా వారు కోరారు. వీణవంక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంట మండల విద్యాధికారి ఎస్. శోభారాణి స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

# లక్ష్మీనగర్ ఫీడర్ పరిధిలో మంగళవారం విద్యుత్ అంతరాయం



**మేడ్చల్, జూన్ 15(పీపుల్స్ డైరీ):-** 33/11 కేవీ గుండ్లపోచంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ లక్ష్మీనగర్ ఫీడర్‌పై చెట్ల కొమ్మల తొలగింపు మరియు నిర్వహణ పనులు చేపట్టనున్నందున మంగళవారం జూన్ 16న విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉ ఒడనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఫీడర్: 11 కేవీ లక్ష్మీనగర్ ఫీడర్ పనుల స్వభావం చెట్ల కొమ్మల తొలగింపు (ట్రీ కట్టింగ్) మరియు నిర్వహణ పనులు 16-06-2026 మంగళవారం సమయం మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ప్రభావిత ప్రాంతాలు: లక్ష్మీనగర్, మాణిక్‌రెడ్డి నగర్, ఊర్జితాస్ విల్లాస్-2, ఊర్జితాస్ విల్లాస్-3, సంజనాస్ అపార్ట్‌మెంట్స్, ప్రైమస్ ఎప్సిలాన్ మరియు ప్రెస్టీజ్ గ్రీన్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ (ఏఈ) కె. విజయ్‌కుమార్ కోరారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కమలాపూర్ జూన్15( పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండలం పరిధిలోని కానిపర్తి గ్రామంలో బుడగజంగాలకు చెందిన పస్తం వినోద్ తండ్రి సారయ్య ఇటీవల గుండెపోటుతో మరణించగా అతని ఇద్దరు పిల్లలు అనాథలుగా మారడంతో పాటు కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడడంతో ఈ విషయం తెలుసుకున్న స్నేహ సేవ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి నరేడ్ల సీతారాం రెడ్డి గ్రామ ప్రజల్లో దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలంటూ నమస్తే కానీపర్తి గ్రూపులో పోస్ట్ చేయడంతో సహృదయంతో దాతలు ముందుకు వచ్చి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన వారికి నరెడ్ల సీతారాం రెడ్డి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. దాతల నుండి సమీకరించిన డబ్బులు 60 000 రూపాయలు మృతుడి భార్య భాగ్యలక్ష్మి మరియు కూతురు కు గ్రామ పెద్దల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడిగుటి చేరాలు, ఉప సర్పంచ్ జనగాని చారి బాబు, స్నేహ సేవ ఫౌండేషన్ అధినేత మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీడీవో తొగారి అన్నమయ్య, కోడిగుటి చిన్న బాలరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్, మాటూరి రమణాచారి, బి ఆర్ ఎస్ పార్టీ దబ్బుట కిరణ్, పస్తం ఐలయ్య, సతీష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఫీడర్ నిర్వహణ పనుల నేపథ్యంలో విద్యుత్ అంతరాయం

**మేడ్చల్, జూన్ 15(పీపుల్స్ డైరీ):-** చెట్ల కొట్టివేత మరియు ఫీడర్ల నిర్వహణ పనుల కారణంగా మంగళవారం (16-06-2026) మేడ్చల్ రూరల్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు గౌడవెల్లి సబ్‌స్టేషన్‌కు చెందిన 11 కేవీ ఐడీఏ గౌడవెల్లి ఫీడర్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఉంటుంది. ఈ సందర్భంగా ఇండస్ట్రియల్ ఏరియా, సాన్వి సుకృతి విల్లాస్, బృందావన్ బిల్డర్స్ ప్రాంతాలు ప్రభావితమవుతాయి. అలాగే మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు గౌడవెల్లి సబ్‌స్టేషన్‌కు చెందిన 11 కేవీ ఐడీఏ బసర్‌గాడి ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. దీంతో జ్ఞానాపూర్ గ్రామం, బసర్‌గాడి ఇండస్ట్రియల్ ఏరియా, బసర్‌గాడి గ్రామం, జ్ఞానాపూర్ ఇండస్ట్రియల్ ఏరియా ప్రాంతాలు ప్రభావితమవుతాయి. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయాన్ని గమనించి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ (ఆపరేషన్), మేడ్చల్ రూరల్ కోరారు.

# ప్రైవేట్ ,కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలి

- ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి-ఏబీవీపీ డిమాండ్..



**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 15:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శిశుమందిర్ పాఠశాలలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ హుస్నాబాద్ నగర కార్యదర్శి బత్తుల రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, విద్యార్థులకు అవసరమైన సదుపాయాల లేమి వంటి సమస్యలు కొనసాగుతున్నప్పటికీ వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ విచ్చలవిడిగా కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టడం లేదని, దీనివల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్య భారంగా మారుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన సమయంలో ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రోత్సాహం లభిస్తోందనే భావన ప్రజల్లో ఏర్పడుతోందని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను తగ్గించి ఇంటిగ్రేటెడ్ పాఠశాలల పేరుతో కొద్ది పాఠశాలలకే పరిమితం చేసే ప్రయత్నాలను ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటుకు అభ్యంతరం లేదని, అయితే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి రెండు లేదా మూడు మండలాలకు ఒకే పాఠశాలను ఏర్పాటు చేయడం వల్ల పేద, గ్రామీణ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల కొనసాగించడం విద్యార్థుల హక్కు అని, ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల విలీన ప్రక్రియపై పునరాలోచన చేసి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజాహిత నిర్ణయాలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏబీవీపీ నగర ఉపాధ్యక్షులు సంతోష్, అంజి, శరత్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల అరాచకానికి అడ్డుకట్ట ఎప్పుడు..?

- అక్రమ హోర్డింగులు, టౌన్ ప్లాన్ అధికారులపై ప్రజావాణిలో టీఆర్పీ ఫిర్యాదు...
- చర్యలు తీసుకోకుంటే తల్లిదండ్రులతో కలిసి ఉద్యమిస్తాం....
- టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా....



**కరీంనగర్, జూన్15 పీపుల్స్ డైరీ :** కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థికంగా దోచుకుంటున్నప్పటికీ ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు ప్రేక్షక పాత్ర పోషించడం అత్యంత బాధాకరమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ కరీంనగర్ జిల్లా నాయకులతో కలిసి రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ అఖిల్ పాషా ప్రైవేట్ విద్యాసంస్థలపై ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను బేఖాతరు చేస్తూ అనేక ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ మరియు ఇంజనీరింగ్ కళాశాలలు విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫార్ములు మరియు ఇతర పేర్లతో వేలాది రూపాయలు అదనంగా వసూలు చేస్తూ తల్లిదండ్రులను తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. మరోవైపు విద్యార్థుల పరీక్షా ఫలితాలను నిబంధనలకు విరుద్ధంగా భారీ హోర్డింగులు, ఫ్లెక్సీల రూపంలో ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించి అడ్మిషన్లు పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అక్రమ హోర్డింగులపై మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మరియు టౌన్ ప్లాన్ అధికారులు చర్యలో తీసుకోకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది అన్నారు. విద్యాశాఖ అధికారులు ఈ అక్రమాలన్నీ కళ్ల ముందే జరుగుతున్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని అఖిల్ పాషా మండిపడ్డారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్య వైఖరి కారణంగానే ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా యని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై వెంటనే సమగ్ర విచారణ జరిపి, నిబంధనలను ఉల్లంఘించిన యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అక్రమ హోర్డింగులు ఏర్పాటు చేసి తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తున్న విద్యాసంస్థల అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు మరియు తల్లిదండ్రుల ఆర్థిక భారం దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ఫీజుల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలని, లేదంటే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అఖిల్ పాషా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింక లావణ్య, జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా, ప్రధాన కార్యదర్శి చిగుర్ల మోహన్, కార్యదర్శి దాట్ల శ్రీనివాస్, మండలాల అధ్యక్షులు ఓర్సు రాజు, అమ్మిగల్ల కుమార్, ఓర్సు విమల తదితరులు పాల్గొన్నారు.

# అవకాశాలను వినియోగించుకోండి



**ఎల్కతుర్తి జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** హుస్నాబాద్‌లోని శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈఏపీసెట్ ఈసెట్‌అర్హత సాధించిన విద్యార్థులకు జూలై 19వ తేదీ నుండి ప్రారంభమయ్యే వెబ్ కౌన్సెలింగ్‌లో తప్పకుండా పాల్గొని అడ్మిషన్లు పొందాలని ఎల్కతుర్తి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ సూచించారు. సోమవారం రోజున ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులు తమ ర్యాంకులకు అనుగుణంగా కళాశాలలను ఎంపిక చేసుకునే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో నాణ్యమైన విద్య అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ఆధునిక వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జూలై 19 వ తేదీ నుండి ప్రారంభమయ్యే కౌన్సెలింగ్ ప్రక్రియలో ఈఏపీసెట్ ఈసెట్ అర్హత సాధించిన విద్యార్థులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ర్యాంక్ కార్డు హాల్ టికెట్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ (టీసీ) స్టడీ సర్టిఫికెట్లు కుల మరియు ఆదాయ ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులు అధికారిక కౌన్సెలింగ్ వెబ్‌సైట్ ద్వారా స్లాట్ బుకింగ్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియను పూర్తి చేసి శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్లు పొందాలని ఆయన కోరారు. విద్యార్థుల సౌకర్యార్థం కళాశాలలో హెల్ప్ డెస్క్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

# జాతీయ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ మహిళా జనరల్ సెక్రటరీగా దేవసాని ప్రియదర్శిని నియామకం



**హుజురాబాద్, జూన్ 15: (పీపుల్స్ డైరీ) :** రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య గారి నేతృత్వంలో హుజురాబాద్ నియోజకవర్గ మహిళా జనరల్ సెక్రటరీగా దేవసాని ప్రియదర్శినిని నియమించారు. ఈ నియామక కార్యక్రమం బీసీ, జేఏసీ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు నీలం వెంకటేశం, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు రాందేవ్, కరీంనగర్--పెద్దపల్లి ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిలు యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా దేవసాని ప్రియదర్శిని నియామకంపై పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. హుజురాబాద్ బీసీ జేఏసీ అధ్యక్షుడు సందేల వెంకన్న, గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, ఆలేటి రవీందర్, ఆకుల సదానందం, ఎర్ర బుజ్జ నారాయణ, బండారి శ్రీనివాస్, ఉప్పు శ్రీనివాస్, చిలుకమారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, కోశాధికారి ఇప్పలపల్లి చంద్రశేఖర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మహాత్మా జ్యోతిబా పూలే ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షుడు బుర్ర కుమార్ గౌడ్, తాళ్లపెల్లి అమరేందర్ గౌడ్, సురేందర్, భిక్షపతి, కుమార్ యాదవ్, గరవేణి శ్రీకాంత్, కొలిపాక క్రాంతి, మామునూరి ప్రవీణ్, నడిగోటి రమేష్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ, దేవసాని ప్రియదర్శిని మహిళల అభ్యున్నతి కోసం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ నియామకం ద్వారా మహిళలకు సంస్థాగత స్థాయిలో మరింత ప్రాధాన్యం లభిస్తుందని, బీసీ ఉద్యమం బలోపేతానికి ఆమె సేవలు ఉపయోగపడతాయని నాయకులు అభిప్రాయపడ్డారు.


# సమాజ అభివృద్ధికి ప్రశ్నించడం అత్యవసరం

**కవి, రచయిత నగ్నముని**

## "ప్రశ్న ప్రగతికి మూలం" -- నగ్నముని




**హైదరాబాద్, జూన్ 14: (పీపుల్స్ డైరీ) :** "ప్రశ్న ప్రగతికి మూలం" అని ప్రముఖ అభ్యుదయ కవి, రచయిత నగ్నముని అన్నారు. ఆదివారం రవీంద్రభారతిలోని పైడి జైరాజ్ ప్రివ్యూ థియేటర్‌లో నిర్వహించిన "ప్రశ్నించడమే నేరమా?" పుస్తకావిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నగ్నముని మాట్లాడుతూ, తాను ఐదవ తరగతిలోనే ప్రశ్నించినందుకు దండన ఎదుర్కొన్నానని, అయితే జీవితాంతం ప్రశ్నించే స్వభావాన్ని వదల్లేదని తెలిపారు. సమాజ అభివృద్ధికి ప్రశ్నించడం అత్యవసరమని, ప్రతి ఒక్కరూ ప్రశ్నించే అలవాటు పెంపొందించుకోవాలని పిలుపుని చ్చారు. స్వేచ్ఛాలోచన సహసంపాదకులు డి. హనుమంతరావు సభకు అధ్యక్షత వహించారు. చార్వాకుల నుంచి డాక్టర్ నరేంద్ర దబోల్కర్ వరకు ప్రశ్నించే సంప్రదాయం పాలకులను ఎలా నిలదీసిందో ఆయన వివరించారు. మానవ వికాస వేదిక జాతీయ అధ్యక్షుడు బి. సాంబశివరావు మాట్లాడుతూ, ఈ పుస్తకం భారత రాజ్యాంగంలోని పౌర విధులపై పేర్కొన్న ఆర్టికల్ 51(ఎ)(హెచ్) స్ఫూర్తితో రూపొందిందని తెలిపారు. ఆత్మీయ అతిథి డాక్టర్ గుత్తా జ్యోత్స్న అభ్యుదయ కవితను వినిపిస్తూ, ప్రశ్నించే తత్వం ద్వారానే సామాజిక సంస్కరణలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షులు బడే సాబ్ మాట్లాడుతూ, రాజారామ్మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు వంటి మహనీయులు తమ కాలంలోని మూఢనమ్మకాలను ప్రశ్నించడం వల్లే సమాజంలో మార్పు సాధ్యమైందని అన్నారు. ప్రముఖ రచయిత ఇసనాక మురళీధర్ పుస్తకంలోని అధ్యాయాలు, వ్యాసాలు, అంశాలు, రచనా శైలిపై సమగ్రంగా విశ్లేషణ చేసి సభికులకు వివరించారు. కుమారి యాన సంగీత ప్రదర్శన సభికులను ఆకట్టుకుంది. పుస్తక రచయిత తుమ్మా భాస్కర్ మాట్లాడుతూ, తన రచనలకు స్ఫూర్తినిచ్చిన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు సహచరులకు కృతజ్ఞతలు తెలిపారు. మానవవాది భాసంపట్ల పద్మావతి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా అతిథులను శాలువాలతో సత్కరించగా, అతిథులు రచయిత దంపతులను ఘనంగా సన్మానించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలుగు భాషా చైతన్య సమితి, మానవ వికాస వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పుస్తకావిష్కరణ సభ విజయవంతంగా జరిగింది.



## హెచ్‌పివి వ్యాక్సిన్ తప్పక వేయించుకోవాలి!

**మట్టెవాడ, జూన్ 15 (పీపుల్స్ డైరీ):** 14 సంవత్సరాలు నిండిన బాలికలకు ప్రభుత్వం తరఫున అందిస్తున్న హెచ్.పివి వ్యాక్సిన్ వరంగల్ నగరంలోని సికెఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఉచితంగా అందుబాటులో ఉంచి సేవలందిస్తున్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎల్.దిలీప్ కుమార్ పర్యవేక్షణలో 27వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ పుత్రిక చింతాకుల నైనికకు సోమవారం వ్యాక్సినేషన్ వేయించారు. ఈ సందర్భంగా చింతాకుల అనిల్ మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన బాలికలు తప్పనిసరిగా క్యాన్సర్ బారి నుంచి కాపాడే ఈ వ్యాక్సిన్‌ను వినియోగించుకొని సురక్షిత జీవనం గడపాలని సూచించారు. తద్వారా భవిష్యత్తులో ఎలాంటి క్యాన్సర్ వ్యాధుల బారిన పడకుండా ఉంటారని దీనిని ప్రజలకు మరింత చేరువ చేసి అవగాహన పెంచాలని వైద్య సిబ్బందిని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎండి.మసూద్ అలీ, ఏఎన్ఎం శశికళ, ఆశా వర్కర్లు తేజ రాణి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు మొబైల్ ఫోన్లు అందచేసిన రైల్వే పోలీసులు




**మట్టెవాడ, జూన్ 15 (పీపుల్స్ డైరీ):** రైల్వే ప్రయాణికుల నుండి దొంగతనానికి గురైన మొబైల్ ఫోన్లను సిఈఐఆర్ పోర్టల్ సహాయంతో గుర్తించి స్వాధీనం చేసుకొని, సంబంధిత బాధితులకు సోమవారం వరంగల్ జి.ఆర్.పీ సీఐ పి.సురేందర్ ఆధ్వర్యంలో తిరిగి అందచేశారు. స్వాధీనం చేసిన మొబైల్ ఫోన్లలో వన్ ప్లస్, సామ్ సంగ్ ఎస్ -20, వీవో కంపెనీలకు చెందిన మొబైల్ ఫోన్లు ఉన్నాయని, వాటి మొత్తం విలువ సుమారు రూ.80,000గా అంచనా వేసినట్లు సీఐ సురేందర్ తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిఆర్.పీ సీఐ పి.సురేందర్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పోయిన లేదా దొంగతనానికి గురైన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని తెలిపారు. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసి తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన ప్రజలకు సూచించారు.

## శివనగర్ పాఠశాలలో పౌష్టిక అల్పాహారం ప్రారంభం



**మట్టెవాడ, జూన్ 15 (పీపుల్స్ డైరీ):** నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రవేశపెట్టిన పౌష్టిక అల్పాహారం కార్యక్రమాన్ని సోమవారం శివనగర్ ప్రభుత్వ పాఠశాలలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ముందుగా పాఠశాలకు విచ్చేసిన విద్యార్థిని, విద్యార్థులకు పూలతో స్వాగతం పలికారు. తదనంతరం విద్యార్థిని విద్యార్థు లందరికీ కూడా పౌష్టిక అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లలతో కలిసి నాయకులు అల్పాహారం స్వీకరించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులందరికీ కూడా ప్రభుత్వం అందించిన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను అందచే శారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, పిసిసి కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్, నగర కాంగ్రెస్ నాయకులు శ్రీరామ్ రాజేష్, డివిజన్ అధ్యక్షులు రేణికుంట్ల శివకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేంద్రస్వామి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రంగాపురం పాఠశాలలో అల్పాహార పథకం ప్రారంభం



**నల్లబెల్లి, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని రంగాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అల్పాహార (టిఫిన్) పథకం ఉదయం 8 గంటలకు ఘనంగా ప్రారంభమైంది. పాఠశాల విద్యార్థులందరికీ పోషకాహారంతో కూడిన నాణ్యమైన అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు అధ్యక్షత వహించి, విద్యార్థులకు అల్పాహారాన్ని వడ్డించి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓరుగంటి మాధురి రాజు మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు, వారి విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చిందని, ఇది ఎంతో ఉపయోగకరమైన కార్యక్రమమని కొనియాడారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించడం ద్వారా వారిలో పోషకాహార లోపం తొలగి, చదువుపై మరింత శ్రద్ధ పెట్టేందుకు దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, స్వరాజ్యం, వార్డ్ సభ్యులు క్యాతం సునీల్, మందల సుజాత సతీష్, పంచాయతీ కార్యదర్శి రామారావు పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామ నాయకులు, రాపర్తి అనిల్, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పేదలకు అన్నదానం



**చిట్యాల, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** మండల మాజీ విలేకరి చిట్యాల గ్రామ దివంగత సర్పంచ్ కీర్తిశేషులు మాసు రాజన్న జన్మదిన వేడుకలను హన్మకొండలో నిరుపేద వృద్ధులకు పేద కుటుంబాలకు అన్నదాన కార్య క్రమం మాసు రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాసు రాజన్న చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు వారి కుమారులు మాసు రమేష్ రాకేష్ మాట్లాడుతూ 25 సంవత్సరాల పాటు చిట్యాల మండల విలేకరిగా పనిచేయడం జరిగిందని అదే విధంగా చిట్యాల గ్రామ సర్పంచ్‌గా సేవలు చేసి మృతి చెందడం గ్రామానికి కుటుంబానికి తీరని లోటు అని రాజన్న ఆశయాలను కొనసాగిస్తాం అని వారి అడుగు జాడల్లో ఉంటాం అని పేర్కొన్నారు.

# మట్టి దిబ్బల్లో కూరుకుపోయిన శివలింగం!

### పట్టించుకోని అధికారులు, పురాతత్వ శాఖ -- జాతీయ రహదారి 365 పక్కనే 'లింగాల గడ్డ' దుస్థితి

**నల్లబెల్లి, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** జాతీయ రహదారి 365 పక్కనే ఉన్న ఒక చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాంతం నేడు అధికారుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యంగా మారింది. నారక్కపేట స్టేజీ నుండి గుండ్లపాడు వైపు వెళ్లే మార్గంలో గల 'లింగాల గడ్డ' ప్రాంతం ప్రస్తుతం పూర్తిగా అంతర్థానమయ్యే స్థితికి చేరుకుంది. ఒకప్పుడు భక్తుల జయజయధ్వానాలు, నిత్య పూజలతో వెలిగిన ఈ పుణ్యక్షే త్రం నేడు పొదలు, మట్టి దిబ్బల మధ్య చిక్కుకుపో యింది. ఇక్కడి పురాతన శివలింగం చుట్టూ భారీగా మట్టి పేరుకుపోవడంతో, అది శిథిలావస్థకు చేరి బిక్కుబిక్కుమంటూ కనిపిస్తోంది. స్థానిక చరిత్రను, సంస్కృతిని చాటిచెప్పే ఇలాంటి ఎన్నో ఆనవాళ్లు ఇక్కడ మట్టిలోనే కలిసిపోతున్నాయి. రహదారి గుండా వెళ్లే ప్రయాణికులు, భక్తులు ఈ దృశ్యాలను చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతం పశువుల కాపరులకు, పిచ్చి మొక్కలకు నిలయంగా మారిపోయిందని స్థానికులు వాపోతున్నారు. ఎంతో



చరిత్ర ఉన్న ఈ శివలింగాన్ని, లింగాల గడ్డను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందంటున్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్లే ఇటువంటి పురాతన కట్టడాలు విస్మరణకు గురవుతున్నాయని విమర్శలు వస్తున్నాయి. పురాతత్వ శాఖ అధికారులు ఇప్పటికైనా నిద్ర మత్తు వీడి, తక్షణమే ఈ ప్రాంతాన్ని సందర్శించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మట్టి దిబ్బలను తొలగించి, శివలింగాన్ని పునరుద్ధరించి, చుట్టూ రక్షణ గోడను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. మన ప్రాచీన సంస్కృతిని కాపాడుకునేందుకు ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

### తక్షణమే సంరక్షించాలి

స్థానిక ప్రజాప్రతినిధులు, పురాతత్వ శాఖ అధికారులు స్పందించి ఈ 'లింగాల గడ్డ' ప్రాంతాన్ని పరిశీలించాలని, మట్టి దిబ్బల్లో కూరుకుపోయిన శివలింగాన్ని వెలికితీసి, ఆ ప్రాంతాన్ని పునరుద్ధరించాలని భక్తులు, చుట్టుపక్కల గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## వృద్ధాప్యం ఎవరికి శాపంగా మారకూడదు

**మట్టెవాడ, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** అంతర్జాతీయ వయోవృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవం పురస్కరించుకుని సోమవారం హన్మకొండ జడ్పీ ఆవరణలోని సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ హాలులో సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ హన్మకొండ ఆధ్వర్యంలో ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ అనితారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ ఆక్ట్ 2007, రూల్స్ 2011 గురించి వివరించారు. వయో వృద్ధులకు వరం ట్రిబ్యునల్ బెంచ్ అని వయోవృద్ధులకు ఏ సమస్యలు లేదా వేధింపులకు గురైనా ట్రిబ్యునల్ బెంచ్‌ని సంప్రదించాలని, వృద్ధాప్యం ఎవరికి శాపంగా మారకూడదని అనితా రెడ్డి అన్నారు. వయోవృద్ధుల చట్టంలో మరిన్ని మార్పులు చేర్పులు రావాలని గ్రామ స్థాయిలో ఈ చట్టం గురించి మరింత ప్రచారం ప్రభుత్వం నిర్వహించాలని అన్నారు. వయోవృద్ధులను వేధిస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. సీనియర్ సిటిజన్స్ కి




ఏ సమస్యలు వచ్చినా ట్రిబ్యునల్ బెంచ్‌కి ఫిర్యాదు చేయాలన్నారు. వృద్ధులను గౌరవించడం, ప్రేమించడం మన సంస్కారానికి నిదర్శనం అన్నారు. ఏదిఏమైనా తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదేనని మరువకూడదని డాక్టర్ అనితారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, దేవాచారి, రామమూర్తి, పి.వి శ్రీనివాస్, చంద్రజిత్ రెడ్డి, యుగంధర్, దామోదర్, సరళ, పొన్నాల రాంమోహన్, సంయుక్త, డాక్టర్ ఉష తదితరులు పాల్గొన్నారు.

## 'గోటు విలేజ్ - మాదిగ పల్లెలకు తరలండి'ని విజయవంతం చేయండి



**చిట్యాల, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన 40 రోజుల కార్యచరణ కార్యక్రమం గోటు విలేజ్ - మాదిగ పల్లె కు తరలండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు అంబాల చంద్ర మౌళి మాదిగ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలోని అమ్మ గార్డెన్ నందు ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ మంద తిరుపతి మాదిగ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర నాయకులు చంద్ర మౌళి మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విద్యా సంస్థగత నిర్మాణం జెండా ఆవిష్కరణల కోసం మాదిగ పల్లెల్లోకి ప్రతి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు వెళ్లి అక్కడి మాదిగ యువతను చైతన్యం చేసే విధంగా ముందుకు సాగాలని ఎస్సీల వర్గీకరణ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్లు పోరాటం చేసి వర్గీకరణ సాధించుకున్నామని ఈ సాధించుకున్న వర్గీకరణ ఫలాలను మన జాతి బిడ్డలు అందిపుచ్చుకునేలా వారిని చైతన్యం చేయడం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా గోటు విలేజ్ మాదిగ పల్లెలకు తరలండి కార్యక్రమం ఈనెల 25 నుండి మొదలుకొని జూలై 05 వరకు జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అన్ని మండలాల పరిధిలో ఉన్న గ్రామాలకు నూతన కమిటీల నిర్మాణం జరగాలని అలాగే ఎక్కడైతే గ్రామాలలో నూతన కమిటీలు నిర్మాణం జరగలేదో అక్కడ ఎంఆర్పిఎస్ మరియు ఎంఎస్పి అనుబంధ సంఘాల గ్రామ కమిటీలు నిర్మాణం చేసి అలాగే ఎక్కడైతే గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గద్దెల నిర్మాణం జరగలేదో అక్కడ నూతన గద్దెనిర్మాణాలు చేసి ఏదైతే మాదిగలకు పండుగ దినోత్సవం అయినా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం జూలై 7 తోని 32వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రతి గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు జరిపించి ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన దళిత సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మాట్ల శ్రీనివాస్ ఇసంపెల్లి హారిక ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రాంచందర్ మాదిగ రేణుకుంట్ల సంపత్ కన్నూరి సారయ్య అక్కల రాజయ్య ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ ఎమ్మెస్పి మండల కన్వీనర్ మాడుగుల వీరయ్య ప్రధాన కార్యదర్శి అంబాల సారయ్య అక్కల భద్రయ్య బోయిని కిష్టయ్య మచ్చ సరోత్తమ్ పాల శంకర్ బోయిని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హిందీ బోధించేందుకు దరఖాస్తుల ఆహ్వానం

**నర్సింహులపేట, జూన్ 15 (పీపుల్స్ డైరీ):** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో హిందీ బోధించేందుకు అర్హత కలిగిన అభ్యర్థుల ఎంపిక కోసం ఈ నెల 18న డెమో నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు గురువారం ఉదయం నిర్ణీత సమయానికి మోడల్ స్కూల్‌లో హాజరుకావాలని సూచించారు. అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఇతర ధ్రువపత్రాలను వెంట తీసుకురావాలని పేర్కొన్నారు. డెమోలో ప్రతిభ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక చేపడతామని తెలిపారు.

## ప్రీ ప్రైమరీ బోధనకు దరఖాస్తుల ఆహ్వానం

**మొగుళ్ళపల్లి, జూన్ 15 (పీపుల్స్ డైరీ):** మండలంలోని కొత్తగా మంజూరైన ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో బోధనను నిర్వహించుటకు ఖాళీగా ఉన్న 6-ఇన్స్ ట్రక్టర్, 6-ఆయా పోస్టులకు స్థానిక అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి సోమవారం తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరం నకు 10 నెలల తాత్కాలిక ప్రాతిపదికన వేములపల్లి, మొగుళ్ళపల్లి, మెట్టుపల్లి, కొర్కిశాల, ముల్కలపల్లి, మేదరమెట్ల పాఠశాలలో ఇన్స్‌ట్రక్టర్, ఆయా పోస్టులకు ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు 19.జూన్ సాయంత్రం 4 గంటల వరకు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో దరఖాస్తు ఫారంతో పాటు స్థానికత, విద్యార్హత దృవపత్రాల నకలు, పాస్ ఫోటో ను జతపరచి అందజేయాలని ఎంఈఓ లింగాల కుమారస్వామి పేర్కొన్నారు. ఇన్స్‌ట్రక్టర్‌కు నెలకు 8 వేల గౌరవ వేతనం అందిస్తారు. ఈ పోస్టుకు ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఉండాలి, ప్రీ ప్రైమరీ డిప్లమా లేదా ప్రీ ప్రైమరీ ట్రైనింగ్ చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆయా పోస్టుకు నెలకు.6 వేల గౌరవ వేతనం అందిస్తారు. ఈ పోస్టుకు ఏడో తరగతి ఉత్తీర్ణులైన మార్కుల జాబితా పత్రమును జత చేయాలి. పై పోస్టులకు 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాల లోపు వయసు గల అభ్యర్థులు అర్హులు. స్థానికులకు మొదటి ప్రాధాన్యత ఉండనున్నట్లు ఎంఈఓ తెలిపారు.

# వెలుగులోకి కాకతీయుల నాటి వైభవం

### శనిగరం శివారులో కాకతీయుల నాటి అద్భుత ఆలయం
### నల్లబెల్లి మండలానికి త్వరలో గొప్ప గుర్తింపు!

**నల్లబెల్లి, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రానికి త్వరలోనే సరికొత్త చారిత్రక, ఆధ్యాత్మిక గుర్తింపు లభించనుంది. మండల కేంద్రానికి కొద్ది దూరంలోని శనిగరం గ్రామ శివారులో కాకతీయ రాజులు నిర్మించిన ఒక అద్భుతమైన పురాతన ఆలయం త్వరలోనే వెలుగులోకి రానుంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఆలయం కాకతీయుల నాటి విశిష్ట శిల్పకళా వైభవానికి, సాంస్కృతిక వైభవానికి సజీవ సాక్ష్యంగా నిలిచి ఉంది. ఇన్నాళ్లూ సరైన ప్రచారానికి, ఆదరణకు నోచుకోకుండా మరుగున పడిపోయిన ఈ చారిత్రక కట్టడంపై ఇటీవల పురాతత్వ శాఖ అధికారులు, చరిత్రకారులు ప్రత్యేక దృష్టి సారించారు. కాకతీయుల కాలం నాటి విశేషాలు కలిగిన రాతి స్తంభాలు, గర్భాలయం, కోనేరు, గోడలపై చెక్కిన అపురూప శిల్ప సంపద ఈ ఆలయానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నా యి. వరంగల్ అనగానే కాకతీయుల కట్టడాలు గుర్తొచ్చే తరుణంలో, శనిగరం శివారులోని ఈ ఆలయం కూడా ఆ జాబితాలో చేరడం



విశేషం. ఈ పురాతన ఆలయానికి పూర్వవైభవం తీసుకొచ్చి, దీనిని ఒక ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం, ఉన్నతాధికారులు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇన్నాళ్లూ సరైన ప్రచారా నికి, ఆదరణకు నోచుకోకుండా మరుగున పడిపోయిన ఈ చారిత్రక కట్టడంపై ఇటీవల పురాతత్వ శాఖ అధికారులు, చరిత్రకారులు ప్రత్యేక దృష్టి సారించారు. కాకతీయుల కాలం నాటి విశేషాలు కలిగిన రాతి స్తంభాలు, గర్భాలయం, కోనేరు, గోడలపై చెక్కిన అపురూప శిల్ప సంపద ఈ ఆలయానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. వరంగల్ అనగానే కాకతీయుల కట్టడాలు గుర్తొచ్చే తరుణంలో, శనిగరం శివారులోని ఈ ఆలయం కూడా ఆ జాబితాలో చేరడం విశేషం.ఈ ఆలయ పునరుద్ధరణ పనులు పూర్తయి, భక్తులకు అందుబాటులోకి వస్తే నల్లబెల్లి మండలం పేరు పర్యాటక రంగంలో ప్రముఖంగా నిలుస్తుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల చుట్టుపక్కల ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందడమే కాకుండా, స్థానిక ప్రజలకు, వ్యాపారులకు మరియు యువతకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగవుతాయని ఆశిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా వెలుగులోకి రాని మన కాకతీయుల నాటి వైభవాన్ని అధికారి కంగా గుర్తించి, అందరికీ పరిచయం చేయబో తుండ టం పట్ల శనిగరం గ్రామస్తులు, నల్లబెల్లి మండల ప్రజ లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే ఈ ఆలయ విశిష్టతపై అధికారులు పూర్తి వివరాలు వెల్లడించనున్నారు.



## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**చిట్యాల, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని నవాబుపేట గ్రామంలో వేసవి కాలం సెలవుల సందర్భంగా ఎస్ ఎస్ కే ఎన్జీవో ట్రస్ట్ చైర్మన్ సర్వ శరత్ కుమార్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. గత వారం రోజుల క్రితం నుండి జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా సోమవారం ఫైనల్స్ లో కెప్టెన్ రఘు టీం కెప్టెన్ మనోహర్ టీం హోరా హోరి తలపడగా రఘు లగాన్ టీం విజయం సాదించింది. ఈ సందర్భంగా శరత్ కుమార్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు. క్రీడలు అంటేనే గెలుపోటములు సహజము అన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు రఘు అరుణ్, అజయ్ రాజు చందూ రామ్ గణేష్ నరేష్ సురేష్ గణేష్ రమేష్ శరత్ పాల్గొన్నారు.

## కార్డాన్ సెర్చ్‌లో గుడుంబా సామగ్రి స్వాధీనం



**నర్సింహులపేట, జూన్ 15 (పీపుల్స్ డైరీ):** మండలంలోని పలు తండాల్లో తెల్లవారుజామున పోలీసులు కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తొర్రూరు డీఎస్పీ ఆధ్వర్యంలో, సీఐ పర్యవేక్షణలో నర్సింహులపేట, దంతాలపల్లి, పెద్దవంగర, తొర్రూరు ఎస్ఐలు సిబ్బందితో కలిసి మండలంలోని గోపతండా, వస్రం తండా, మూడ్‌తండా, జగ్గుతండా, లాలి తండాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా 550 లీటర్ల బెల్లం పానకం, 32 లీటర్ల గుడుంబా (నాటు సారాయి), 50 కిలోల నల్లబెల్లం, 3 కిలోల పట్టికను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ మద్యం తయారీకి వినియోగిస్తున్న సామగ్రిని సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ బి. వెంకన్న తెలిపారు.

## ఫోర్ట్ రోడ్ బొడ్రాయి సన్నిధానంలో మహా అన్నదానం



**వరంగల్, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ ఫోర్ట్ రోడ్ బొడ్రాయి సన్నిధానంలో అమావాస్య సందర్భంగా సోమవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు గత 19 నెలలుగా అన్నదాన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు వారి సేవాభావానికి ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి భరత్, గొర్రె చెరాలు, అప్రధపు సారంగపాణి, మంతిని చక్రధర్, పొన్నం కుమారస్వామి, కామ్మ రామ్మోహన్, తోట వీరభద్రం, కొత్తపల్లి శ్రీను, గుడికందుల ప్రగత్, గట్టు శివాజీ.గుణల మదు.తదితరులు పాల్గొన్నారు.

## అమ్మమాట అంగన్వాడీ బాట గ్రామస్తులతో ర్యాలీ



**మొగుళ్ళపల్లి, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని పర్లపల్లి, మొగుళ్ళపల్లి రెండు గ్రామాలలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, అరుణా దేవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. అంగన్వాడి సెంటర్ లోకి కొత్తగా పిల్లలను నమోదు చేసేందుకు గ్రామాలలో చిన్నారులు, గ్రామస్తులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. మూడు నుండి ఆరు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడీ సెంటర్ కి పంపించాలని గ్రామస్తులకు తెలియజేశారు. ముఖ్య అతిథి పర్లపల్లి గ్రామ సర్పంచ్ జోరుక సదయ్య, మాట్లాడుతూ. గ్రామంలోని 3 నుండి6 లోపు చిన్నారులను అన్ని అంగన్వాడి సెంటర్లకు పంపించుటకు గ్రామంలోని ప్రజలను మోటివేషన్ చేస్తామని చెప్పారు. సమావేశంలో. 3 -6 పిల్లలకు సంబంధించిన ప్రీస్కూల్ పుస్తకాలు, మెటీరియల్ గ్రామ సర్పంచ్ జోరుక సదయ్య, అందజేశారు. సమావేశంలో అంగన్వాడీ టీచర్లు పద్మ, సరోజన, ప్రమీల, సరూప, స్వప్న, వెన్నెల, రజిత, శ్రీమత, అంగన్వాడి హెల్పర్స్ ఆయాలు, కిశోర బాలికలు పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు,నోట్ బుక్స్ పంపిణీ



**గణపురం, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని సర్పంచ్ కావట్టి రజిత రవీందర్ అన్నారు. సోమవారం మండలంలోని చెల్పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాసంవత్సర ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాగత తోరణాలు ఫ్లెక్సీలు విద్యార్థులను ఆకర్షించే విధంగా ఏర్పాటు చేశారు. మొదటి రోజు పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు స్థానిక సర్పంచ్ కావటి రజిత రవీందర్ చేతుల మీదుగా సీఎం కిట్, పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ తదితర వాటిని బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉచిత విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు కేటాయిస్తుందని ప్రజలందరూ సభ్యులు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, ఉపాధ్యాయులు చెప్పిన మాట విని ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం అందిస్తున్న ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలువుల అశోక్ ఉపాధ్యాయులు, విద్యార్థులుపాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి ఆరోగ్య భద్రత కల్పించడమే లక్ష్యం

### నులి పురుగుల నివారణ, పల్స్ పోలియో, డయేరియాపై అవగాహన కార్యక్రమాల నిర్వహణ పట్ల సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** ప్రతి చిన్నారికి ఆరోగ్య భద్రత కల్పించడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం, పల్స్ పోలియో కార్యక్రమం, స్టాప్ డయేరియా క్యాంపెయిన్ అమలుపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జూన్ 16 నుండి జూలై 31, 2026 వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్లలోపు పిల్లల్లో డయేరియా కారణంగా సంభవించే మరణాలను నివారించడం, ఓఆర్ఎస్, జింక్ వినియోగంపై అవగాహన పెంపొందించడం, సురక్షిత త్రాగునీరు, పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం వంటి అలవాట్లను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. క్యాంపెయిన్ లో భాగంగా ఓఆర్ఎస్, జింక్ మాత్రల పంపిణీ, చేతులు కడుక్కోవడంపై ప్రదర్శనలు, త్రాగునీటి నాణ్యత పరీక్షలు, అంగన్‌వాడీలు, పాఠశాలలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు, తల్లులకు ప్రత్యేక అవగాహన సమావేశాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తల్లిపాలను





కొనసాగించడం, పరిశుభ్రమైన త్రాగునీరు వినియోగించడం, సబ్బుతో చేతులు కడుక్కోవడం వంటి అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పల్స్ పోలియో కార్యక్రమం అమలుపై సమీక్ష నిర్వహించారు. జూన్ 28, 2026న బూత్ డే నిర్వహించి, జూన్ 29, 30 తేదీలలో ఇంటింటి సందర్శనలు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో నిరోధక రెండు చుక్కల మందు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 0–5 సంవత్సరాల పిల్లలు 80,411 మంది ఉన్నారని తెలిపారు. వీరందరికీ పోలియో చుక్కలు అందించేందుకు 1,148 పోలియో బూత్‌లు, 30 మొబైల్ బృందాలు, 34 ట్రాన్సిట్ పాయింట్లు, 4,375 మంది సిబ్బందిని వినియోగిస్తున్నట్లు వివరించారు. అనంతరం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహణపై సమీక్షించారు. ఈ కార్యక్రమం జూలై 13, 2026న, మాప్-అప్ కార్యక్రమం జూలై 20, 2026న నిర్వహించనున్నట్లు తెలిపారు. 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారికి అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిప్యూటీ డెమో కేవి రాజు, సంబంధిత జిల్లా అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు, తదితరులున్నారు.





## ఖరగ్‌పూర్ ఐఐటీలో సీటు సాధించిన రాచర్ల అక్షయ్ సందేశ్

**గణపురం, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** జేఈఈ అడ్వాన్స్ డ్ ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన రాచర్ల రామకృష్ణ రాధిక దంపతుల కుమారుడు రాచర్ల అక్షయ్ సందేశ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా 646 వ ర్యాంకు సాధించి ఖరగ్ పూర్ ఐఐటీ లో సీటు సాధించారు. ఖరగ్ పూర్ ఐఐటీలో సీటు సాధించిన అక్షయ్ సందేశ్ ను స్థానిక సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్,ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ, గ్రామీణ స్థాయి నుండి అత్యుత్తమ ప్రతిభతో ఖరగ్ పూర్ ఐఐటీలో సీటు సాధించడం తోటి విద్యార్థులకు ఆదర్శప్రాయడని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

### పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**గణపురం, జున్ 15 (పీపుల్స్ డైరీ) :** కృషి, పట్టుదల ఉంటే ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమేనని మండల కేంద్రానికి చెందిన రాచర్ల అక్షయ్ సందేశ్ నిరూపించాడు. జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో ఓబీసీ విభాగంలో 646వ ర్యాంకు సాధించి పశ్చిమ బెంగాల్‌లోని ప్రతిష్ఠాత్మకమైన (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) ఖరగపూర్ లో ప్రవేశానికి అర్హత సాధించాడు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అక్షయ్ సందేశ్‌ను ఘనంగా సన్మానించారు. రాచర్ల రామకృష్ణ రాధిక దంపతుల కుమారుడైన అక్షయ్ సందేశ్ విద్యా రంగంలో మరో మైలురాయిని చేరుకున్నాడని పలువురు అభినందించారు. ఇంటర్మీడియట్‌లో 1000 మార్కులకు గాను 985 మార్కులు సాధించిన అతడు, జేఈఈ అడ్వాన్స్‌డ్‌లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఐఐటీ సీటు దక్కించుకోవడం విశేషమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భీమనాథుని సత్యనారాయణ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అక్షయ్ సందేశ్ ఆదర్శంగా నిలిచాడన్నారు. కష్టపడి చదివితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఆయన విజయంతో మరోసారి రుజువైందన్నారు. విద్యార్థులు విద్యనే ఆయుధంగా చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అనంతరం సంఘం నాయకులు, సభ్యులు అక్షయ్ సందేశ్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. అతని భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గణపురం పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ జన్నయ్య, రాచర్ల ఆనందం, గ్రామ అధ్యక్షులు మార్త వెంకట రమణయ్య, క్యాతం శ్రీనివాస్, కాంబత్తుల ప్రభాకర్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ పరిష రవి, నాయకులు పాసికంటి వెంకన్న, మాచర్ల శ్రీను, సంఘపు రవి, అంకం సారంగపాణి, రాచర్ల రామకృష్ణ, కూచన సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బలోపేతానికి సభ్యత్వ నమోదు కీలకం

### మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

**మణుగూరు, జూన్ 15(పీపుల్స్ డైరీ) :** పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. సోమవారం మణుగూరు మండలం హనుమాన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయాలని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ



కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీ పట్ల విశ్వాసాన్ని మరింత పెంచాలని సూచించారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆ భూములను భూస్వాములు ఆక్రమించడం చట్టవిరుద్ధం

### 16న ఇల్లందులో ప్రదర్శనను జయప్రదం చేయండి - అఖిలపక్షం నాయకులు

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** మామిడి గుండాల ప్రాంతంలోని పేద గిరిజనులు 50 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న సీలింగ్ భూములను భూస్వాములు ఆక్రమించడం చట్ట విరుద్ధమని అఖిలపక్షం నాయకులు నరాటి వెంకటేశ్వర్లు అన్నారు. ధనియాలపా డు గ్రామంలో ఆ ప్రాంత ఆదివాసి,గిరిజన, పేద రైతులతో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇల్లందు మండలం మామిడి గుండాల ప్రాంతంలో జలగం వెంగళరావు ప్రభుత్వ హయాంలో రాఘవేందర్ రావు భూస్వామి మామిడి గుండాల ప్రాంతంలోని అడవులను అధికారాన్ని అడ్డం పెట్టుకొని 3700 ఎకరాలు పట్టా చేయించుకున్నారని ఈ అడవిని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పేదలు ఆదివాసీ,గిరిజనులు నరికి సేద్యం చేస్తూ జీవిస్తున్నారని న్యూ డెమోక్రసీ



ఉద్యమ ఫలితంగా 2700 ఎకరాల భూమిని సీలింగ్ కింద కుటుంబానికి 5 ఎకరాలు చొప్పున పేదలకు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంచుతున్నట్లు ప్రకటించిందని, పంచిన భూమికి నేటికీ హద్దులు చూపించలేదని, హక్కు పత్రాలు ఇవ్వలేదని విమర్శించారు. కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు ఈసం భద్రయ్య, నునావత్ రాందాస్,పెనక మంగయ్య, జబ్బ అంజయ్య, ఉపసర్పంచ్ అంగోత్ ఆంజనేయులు, దొర ఈసం సోమయ్య, పటేల్ సనప నర్సయ్య,సేవ్య నాయక్, కున్సోత్ శ్రీను, వెంకన్న, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లికి రెగ్యులర్ ఎంపీడీవోను నియమించాలి

### జిల్లా కలెక్టర్‌కు సిపిఐ వినతి

**నల్లబెల్లి, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** నల్లబెల్లి మండల కేంద్రానికి రెగ్యులర్ ఎంపీడీవో (పూణా) లేకపోవడం వల్ల మండలంలోని 29 గ్రామ పంచాయతీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పూర్తిస్థాయి అధికారిని నియమించాలని సిపిఐ నల్లబెల్లి మండల కార్యదర్శి బట్టు సాంబయ్య కోరారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజా పాలన' (గ్రీవెన్స్) కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను కలిసి ఈ మేరకు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బట్టు సాంబయ్య మాట్లాడుతూ... ప్రస్తుతం నర్సంపేట ఎంపీడీవో నల్లబెల్లి మండలానికి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అయితే, ఆయన సకాలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి అందుబాటులో ఉండకపోవడం వల్ల ప్రజల సమస్యలు అపరి ష్కృతంగా పేరుకుపోతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నిత్యం వందలాది మంది ప్రజలు తమ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చి, అధికారి లేకపోవడంతో వెనుతిరగాల్సివస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

### కలెక్టర్ సానుకూల స్పందన...

సిపిఐ నాయకుల వినతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సానుకూలంగా స్పందించారు. నల్లబెల్లి మండల ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని, వచ్చే నెలలో కచ్చితంగా అక్కడ రెగ్యులర్ ఎంపీడీవోను నియమించేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగు పనులు ప్రారంభం



**నర్సింహులపేట, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన రైతు మంద సురేందర్ రెడ్డి తన ఐదున్నర ఎకరాల వ్యవసాయ భూమిలో పత్తి విత్తనాల నాట్ల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పనుల్లో సుమారు 20 మంది వ్యవసాయ కూలీలతో పత్తి విత్తనాలు నాటిస్తున్నారు. ఆధునిక సాగు పద్ధతులను అనుసరిస్తూ అధిక దిగుబడులు సాధించాలనే లక్ష్యంతో పత్తి విత్తనాల నాట్లు చేపట్టినట్లు రైతు మంద సురేందర్ రెడ్డి తెలిపారు. సాగు పనుల ద్వారా స్థానిక కూలీలకు ఉపాధి లభిస్తోందని గ్రామస్థులు పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా కొనసాగితే ఈ ఏడాది పత్తి పంట ఆశాజనకంగా ఉంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**కేసముద్రం, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** కేసముద్రం గ్రామంలో సాయంత్రం తాటి చెట్టుపై నుంచి కింద పడడంతో ఊట్కూరి శ్రీను అనే గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 అత్యవసర సేవల వాహనానికి సమాచారం అందించడంతో సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం శ్రీను పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బబ్బురు ఉప్పలయ్య వైద్యశాలకు వెళ్లి క్షతగాత్రుడిని పరామర్శించారు. గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం వెంటనే స్పందించాలని, ప్రమాదానికి గురైన శ్రీనుకు 10 లక్షల రూపాయల పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెట్లు ఎక్కే సమయంలో ప్రమాదాలు జరగకుండా గీత కార్మికులకు భద్రతా పరికరాలు, బీమా సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.



# ఉపాధి పనులను వేగంగా పూర్తి చేయాలి

## వైరా నియోజకవర్గంలోని ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించడంతో పాటు, గ్రామాభివృద్ధికి ఉపయోగపడే పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే సాగునీటి వనరుల అభివృద్ధి పనులను ప్రాధాన్యతగా చేపట్టి, మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. సోమవారం వైరా నియోజకవర్గ పరిధిలో పర్యటించిన జిల్లా కలెక్టర్, వైరా మండలం సొన్నాల లక్ష్మీపురం గ్రామంతో పాటు కొనిజర్ల మండల కేంద్రంలో కొనసాగుతున్న కేనాల్ లింక్ కాలువ పూడికతీత పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి కలెక్టర్ కార్మికులతో మాట్లాడారు. వేతనాలు సకాలంలో అందుతున్నాయా, పనుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న పనులు గ్రామీణ ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడంతో పాటు వ్యవసాయాభివృద్ధికి దోహదపడేలా ఉండాలని అన్నారు. కాలువల పూడికతీత, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులు, రైతులకు సాగునీరు అందించే మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనుల లభ్యతను పెంచి, ఎక్కువ మంది కార్మికులకు పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు అందేలా చూడాలని, కూలీల హాజరు నమోదును పారదర్శకంగా నిర్వహించాలని, మాస్టర్ రోల్స్‌లో ఎటువంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పనుల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాలని, పనుల నాణ్యతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి పనిని ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా ఫోటో క్యాప్చరింగ్ చేసి నమోదు చేయాలని, జియో ట్యాగింగ్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించు కోవాలని కలెక్టర్ అన్నారు. అనంతరం మాస్టర్ కార్డులను పరిశీలించిన కలెక్టర్, పని దినాల నమోదు, హాజరు వివరాలు, చెల్లింపుల స్థితిగతులపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. జిల్లాలో ఉపాధి హామీ పనులను మరింత వేగవంతం చేయడంతో పాటు మహిళా సంఘ భవనాల నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఎంపీడీవోలు పనుల అమలు, పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అధిక సంఖ్యలో కార్మికులను సమీకరించి పనులు నిర్వహిస్తే అదనపు కాంపోనెంట్ నిధులు పొందే అవకాశం ఉందని తెలిపారు. కార్మికులు చేసిన పనికి సంబంధించిన వేతన వివరాలను అదే రోజున వారికి స్పష్టంగా తెలియజేయాలని, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, వ్యవసాయ మౌలిక సదుపాయాల బలోపేతంలో ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీలలో కొనిజర్ల తహసీల్దార్ అరుణ, ఎంపీడీవో ఉపేంద్రయ్య, సర్పంచ్ గుదే పుష్పావతి, వైరా తహసీల్దార్ సురేష్, ఎంపీడీవో సక్రు నాయక్, లక్ష్మీపురం సర్పంచ్ నూతి వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.



# పారదర్శకంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఖమ్మం, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** "అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి మధ్యవర్తులు లేకుండా, వంద శాతం పారదర్శకంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన 46 మంది లబ్ధిదారులకు రూ.16,64,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ నిధులు కొండంత అండగా నిలుస్తున్నాయన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు రూపాయి కూడా పక్కదారి పట్టకుండా, ఎలాంటి మధ్యవర్తులు లేకుండా పారదర్శకంగా పంపిణీ చేస్తూ నేరుగా లబ్ధిదారుల చేతులకే ఈ ఆర్థిక సాయం అందేలా చూస్తున్నామని వివరించారు. కార్పొరేట్ వైద్య భారాన్ని మోయలేక సతమతమవుతున్న పేద కుటుంబాలకు ఈ సీఎంఆర్ఎఫ్ సహాయం ఎంతో భరోసానిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే వేదికగా ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం నిరంతరం అందుబాటులో ఉంటుందని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్వాగతం పలికిన ఉపాధ్యాయులు



**ఏన్కూరు, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** సోమవారం పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా బురద రాఘవాపురం సర్పంచ్ రాణి, ఉప సర్పంచ్ వెంకటనారాయణ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాగి సుజాత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థులను పుష్ప గుచ్చాలతో, చాక్లెట్స్‌తో పాఠశాలలోకి ఆహ్వానం పలికారు. పాఠశాలను మామిడి తోరణాలతో అలంకరించారు. విద్యార్థులందరూ మంచిగా చదువుకొని, మంచి పౌరులుగా ఎదగాలని, ఊరుకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. వెంకటనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని, పుష్టికరమైన మధ్యాహ్న భోజనం పెడుతున్నారని రెండు జతల బట్టలు , నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్కులు ఇస్తున్నారని ఈ సంవత్సరం కొత్తగా ఉదయం టిఫిన్ , ప్రతి విద్యార్థికి వర్క్ బుక్కులు ఇస్తున్నారు ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాగి సుజాత, పొట్ట రామారావు, శ్రీనివాసరావు, పుల్లయ్య, నరేష్, భాస్కర్ నాగేశ్వరరావు, సులోచన, కృష్ణ, బావ్ సింగ్‌లు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం ముట్టడించిన గిరిజన రైతులు

## హామీలు నెరవేర్చాలి...లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం : భూక్యా వీరభద్రం

**ఏన్కూర్, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు మండలంలో పోడు రైతుల సమస్య తీవ్రరూపం దాల్చింది. పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. మూలపోచారం, రంగాపురం, నెమలిపురి, రామ్‌నగర్ తండా గ్రామాలకు చెందిన వందలాది మంది గిరిజన రైతులు పెద్దఎత్తున తరలివచ్చి కార్యాలయాన్ని ముట్టడి చేసి ఆందోళన చేపట్టారు. సమస్యపై స్పష్టమైన హామీ ఇచ్చే వరకు అక్కడి నుంచి కదలమని బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పంట రుణాలు మాఫీ చేయాలి, గిరిజన రైతులకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ, గత ప్రభుత్వ కాలంలో హక్కు పత్రాల ఆధారంగా తీసుకున్న పంట రుణాలను ఇప్పటికీ మాఫీ చేయకుండా బ్యాంకు అధికారులు బలవంతపు



వసూళ్లు జరుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గిరిజన రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే రుణమాఫీ చేసి కొత్త పంట రుణాలు అందించకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆందోళన సందర్భంగా రైతుల డిమాండ్ మేరకు స్థానిక తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు తిమ్మరావుపేటలో ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్‌తో పాటు వ్యవసాయ శాఖ మండల అధికారులను పిలిపించి, పోడు రైతులు, గిరిజన సంఘం, సిపిఎం నాయకుల సమక్షంలో సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. పది రోజుల్లో మరోసారి బ్యాంకు, వ్యవసాయ శాఖ అధికారులతో తహసిల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం గిరిజన రైతులు ఆందోళనను విరమించారు. చివరగా తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ సిహెచ్ శేషగిరి రావుకు సమర్పించారు. గిరిజన రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ ధర్నాలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బానోత్ బాలాజీ, సిపిఎం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి ఏర్పుల రాములు, ఇటికాల లెనిన్, భూక్య లక్ష్మ, సాయి తదితరులు పాల్గొని రైతులకు మద్దతు తెలిపారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన పాయం



**పినపాక, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** మండలపరిధిలోని సీతంపేట గ్రామపంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం నాడు ప్రారంభించారు. సీతంపేట గ్రామంలోని ఎస్సీ,బీసీ కాలనీలలో రూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు.మెరుగైన విద్యా,పోషకాహార సౌకర్యాలు అందించే లక్ష్యంతో రూ. 2.50 లక్షల వ్యయంతో పునర్నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రారంభించారు. తదుపరి ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లోని జీవీఆర్ ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ...ప్రజలకిచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకపోవటమే లక్ష్యం అన్నారు. పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి అడ్డా అన్నారు.ఈసందర్భంగా మండలంలోని లబ్ధిదారులకు 17 సీఎం రిలీఫ్ ఫండ్, 30 కళ్యాణలక్ష్మి చెక్కులను అందించారు.

# ఘనంగా మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు






**ఖమ్మం, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినోత్సవాన్ని పురస్కరించు కుని ఖమ్మం జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం మదర్ తెరిస్సా ఆశ్రమంలో మానసిక వికలాంగులకు అల్పాహారం, ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నేతలు మాట్లాడుతూ... సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రక్తదానం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి కొత్త జీవితం అందించవచ్చని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సంక్షేమం, అభివృద్ధి రెండు చక్రాల్లా ముందుకు తీసుకెళ్తున్నామని భట్టి విక్రమార్క అధ్వర్యంలో పేర్కొన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న భట్టి విక్రమార్క నాయకత్వం ఆదర్శప్రాయమని కొనియాడారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహించడం తమకు గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో అనేక మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. కార్యక్రమం అనంతరం భట్టి విక్రమార్కకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

# మండల అధికారులకు ఘన సన్మానం





**పినపాక, జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** పినపాక మండల ఎంపీడీవో సంకీర్త్, ఎంపీఓ శ్రీనివాస్‌ను పినపాక మండల ఉప సర్పంచ్‌ల సంఘం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీవో, ఎంపీడీవో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న 23 గ్రామపంచాయతీలలో ప్రతి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామపంచాయతీలలో సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రతి గ్రామపంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షులు దాట్ల రాజేష్, ఉపాధ్యక్షులు అచ్చా నవీన్, సహాయ కార్యదర్శి గంగిరెడ్డి సందీప్ రెడ్డి, కోశాధికారి నిట్టా శిరీష, ఆరె నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిలిచే నాయకుడు భట్టి విక్రమార్క

**ఏన్కూర్. జూన్ 15 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకుని ఏన్కూరులో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేడుకలు నిర్వహించారు. ప్రధాన కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేస్తూ, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భట్టి విక్రమార్క ప్రజల పక్షాన నిలిచే నాయకుడని, ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ గుగులోత్ లచ్చిరామ్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్, జిల్లా నాయకులు సామేలు, ప్రభావతి రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ భూక్యాలాలు నాయక్, మాజీ ఎంపిటిసి ధర్మారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, మాలోతు నరసింహారావు, కని శెట్టి వెంకన్న, గుర్రం రవి, పులబాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# పీపుల్స్ డైరీపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలి



**చిట్యాల, జూన్ 15(పీపుల్స్ డైరీ) :** నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ వారికి అండగా నిలబడుతున్న దమ్మున్న పత్రిక పీపుల్స్ డైరీ తెలుగు దినపత్రిక పై పరువు నష్టం దావా అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కేసులు పెట్టిన వారు వెనక్కి తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పేదలకు జరుగుతున్న అన్యాయాలను భూ కబ్జాలను వెలుగులోకి తీసుకువచ్చి పేద ప్రజలకు అండగా ఉన్నందుకు పీపుల్స్ డైరీ పై పరువు నష్టం దావా విలేకరులపై అక్రమ కేసులు పెట్టిన ఆర్టిఐ మాజీ కమిషనర్ శంకర్ నాయక్ కేసులను వెనక్కి తీసుకోవాలన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com